శంభోమహాదేవ

# శ్రీశుభకృత్‌నామ సంవత్సర శుభ ముహూర్తాలు 2022-23

## చైత్రమాసం

02.04.22 శనివారం, పాడ్యమి — రేవతి, మేషం ఉ.7.48 వసంతనవరాత్రులు కలశ స్థాపన, ఉగాది పూజ, నూతన వ్యాపారం, దస్త్రం, సమస్త శుభాలు.

06.04.22 బుధవారం, పంచమి — రోహిణి మేషం ఉ.7.31 వసంత పంచమి, వివాహం ఉపనయనం, అక్షరస్వీకారం, గృహారంభం, దస్త్రం.

10.04.22 ఆదివారం, నవమి — పుష్యమి అభిజిత్‌లగ్నం, మ॥12.30 శ్రీరాములవారి కల్యాణం.

14.04.22 గురువారం, త్రయోదశి — ఉత్తర, ధనుర్లగ్నం, రా.12.01, వివాహం, గృహప్రవేశం, వాస్తుపూజ, ప్రయాణాలు.

16.04.22 శనివారం, పూర్ణిమ — చిత్త, ధనుర్లగ్నం, రా.11.53 వివాహం, గృహప్రవేశం, వాస్తుపూజ, ప్రయాణాలు.

21.04.22 గురువారం, బ॥ పంచమి — మూల, వృషభలగ్నం, ఉ॥7.58 వివాహం, విగ్రహ ప్రతిష్ఠ, దస్త్రం, అక్షరస్వీకారం, నామకరణం, కేశఖండన, బోరింగ్.

## వైశాఖమాసం

04.05.22 బుధవారం కర్తరి ప్రారంభం

29.05.22 వాస్తు సంబంధమైనవి పనికిరావు.

07.05.22 శనివారం, సప్తమి, — పుష్యమి, ధనుర్లగ్నం, రా.10.30 వివాహం, గర్భాదానం, ప్రయాణాలు.

08.05.22 ఆదివారం, సప్తమి — పుష్యమి, మిథునలగ్నం ఉ॥9.45 అన్నప్రాసన, నూతన వ్యాపారం, కేశఖండన, బారసాల, ఉయ్యాల, అక్షరాభ్యాసం.

12.05.22 గురువారం, ఏకాదశి — ఉత్తరా, మిథునలగ్నం, ఉ.9.36 వివాహం, ఉపనయనం, విగ్రహ ప్రతిష్ఠ, వ్యాపారం, అక్షరాభ్యాసం, శుభాలు.

14.05.22 శనివారం, త్రయోదశి — చిత్త, మిథునలగ్నం ఉ.8.56 వివాహం, ఉపనయనం, విగ్రహ ప్రతిష్ఠ, వ్యాపారం, అక్షరాభ్యాసం, శుభాలు.

20.05.22 శుక్రవారం, బ॥ పంచమి — ఉత్తరాషాఢ, ధనుర్లగ్నం రా.9.38 వివాహం, గర్భాదానం, ప్రయాణాలు.

26.05.22 గురువారం, ఏకాదశి — రేవతి, ధనుర్లగ్నం రా.9.13 వివాహం, గర్భాదానం, ప్రయాణాలు.

## జ్యేష్ఠమాసం

04.06.22 శనివారం, పంచమి — పుష్యమి, మిథునలగ్నం ఉ.7.58 గృహారంభం, నూతనవ్యాపారం, కేశఖండన, బారసాల, శుభాలు.

06.06.22 సోమవారం, సప్తమి మఖ — ధనుర్లగ్నం రా.8.35 గృహప్రవేశం, గర్భాదానం, ప్రయాణం, సమస్త శుభాలు.

09.06.22 గురువారం, దశమి, హస్త — ధనుర్లగ్నం, రా.8.15 వివాహం, గృహప్రవేశం, గర్భాదానం, ప్రయాణం, సమస్త శుభాలు.

22.06.22 బుధవారం, దశమి, రేవతి — మకరలగ్నం, రా.9.10 వివాహం, గృహప్రవేశం, గర్భాదానం, ప్రయాణం, సమస్త శుభాలు.

23.06.22 గురువారం, దశమి, — అశ్విని, మకరలగ్నం, రా.8.54 వివాహం, గృహప్రవేశం, గర్భాదానం, ప్రయాణం, సమస్త శుభాలు.

## ఆషాఢమాసం

01.07.22 శుక్రవారం, విదియ — పుష్యమి, ఉ.8.00 బారసాల, నామకరణం, అన్నప్రాసన, క్రయవిక్రయాలు.

04.07.22 సోమవారం, పంచమి — మఖ ఉ.8.15 బారసాల, నామకరణం, అన్నప్రాసన, క్రయ విక్రయాలు.

09.07.22 శనివారం, దశమి — స్వాతి ఉ.7.55 బారసాల, నామకరణం, అన్నప్రాసన, క్రయవిక్రయాలు.

13.07.22 బుధవారం, పూర్ణిమ — పూర్వాషాఢ ఉ.9.35 బారసాల, నామకరణం, అన్నప్రాసన, క్రయవిక్రయాలు, గురుపూర్ణిమ.

15.07.22 శుక్రవారం, బ॥విదియ — శ్రవణం, ఉ.8.15 బారసాల, నామకరణం, అన్నప్రాసన, క్రయవిక్రయాలు.

20.07.22 బుధవారం, సప్తమి — రేవతి, ఉ.7.31 బారసాల, నామకరణం, అన్నప్రాసన, క్రయవిక్రయాలు.

24.07.22 ఆదివారం, ఏకాదశి — రోహిణి, ఉ.9.15 బారసాల, నామకరణం, అన్నప్రాసన, క్రయవిక్రయాలు.

## శ్రావణమాసం

30.07.22 శనివారం, విదియ — మఖ, మీనం, రా.9.40 వివాహం, గృహప్రవేశం, గర్భాదానం.

03.08.22 బుధవారం, షష్ఠి — హస్త, సింహం ఉ.8.10 వివాహం, శంఖుస్థాపన, క్రయ విక్రయాలు.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

| | |
|---|---|
| 04.08.22 గురువారం, సప్తమి | చిత్త, సింహలగ్నం, ఉ.8.06 వివాహం, శంఖుస్థాపన, క్రయవిక్రయాలు. |
| 04.08.22 గురువారం, సప్తమి | స్వాతి, కుంభం రా. 8.26 వివాహం, గృహప్రవేశం, గర్భాదానం. |
| 10.08.22 బుధవారం, చతుర్దశి | ఉత్తరాషాఢ, మీనం, రా.8.50 వివాహం, గృహప్రవేశం, గర్భాదానం. |
| 11.08.22 గురువారం, పూర్ణిమ | శ్రవణం, మీనం, రా.8.46 వివాహం, గృహప్రవేశం, గర్భాదానం. |
| 21.08.22 ఆదివారం, బ॥ దశమి | మృగశిర, మీనం, రా.8.38 వివాహం, గృహప్రవేశం, గర్భాదానం. |

### భాద్రపద మాసం

| | |
|---|---|
| 29.08.22 సోమవారం, విదియ | ఉత్తర ఉ.9.50 అన్నప్రాసన, బారసాల, నామకరణం, ఉయ్యాల, శుభకార్యాలు. |
| 01.09.22 గురువారం, పంచమి | స్వాతి, ఉ.7.55 అన్నప్రాసన, బారసాల, నామకరణం, ఉయ్యాల, శుభకార్యాలు. |
| 05.09.22 సోమవారం, దశమి | మూలా ఉ.10.40 అన్నప్రాసన, బారసాల, నామకరణం, ఉయ్యాల, శుభకార్యాలు. |
| 08.09.22 గురువారం, త్రయోదశి | శ్రవణం ఉ.10.18 అన్నప్రాసన, బారసాల, నామకరణం, ఉయ్యాల, శుభకార్యాలు. |
| 09.09.22 శుక్రవారం,చతుర్దశి | ధనిష్ఠ ఉ.10.15 అన్నప్రాసన, బారసాల, నామకరణం, ఉయ్యాల, శుభకార్యాలు. |
| 10.09.22 శనివారం, పూర్ణిమ | శతభిషం ఉ.7.40 నుండి 8.10 వరకు శుక్రవారం, చతుర్దశి, ధనిష్ఠ. |

### తుదపరి మహాలయ పక్షాలు

**16.09.22 శుక్రవారం నుండి 01.12.2022 గురువారం, శుక్రమౌఢ్యమి ఉన్నది.**
**లగ్నములు వివాహ శుభకార్యములు ఉండవు.**
**భాద్రపదం, ఆశ్వయుజం, కార్తీకం, మార్గశిర శుద్ధ అష్టమి వరకు శుక్రమౌఢ్యమి.**

### ఆశ్వయుజ మాసం

| | |
|---|---|
| 26.09.22 సోమవారం, పాడ్యమి | హస్త, ఉ.9.10 దేవినవరాత్రులు, కలశస్థాపన. |
| 28.09.22 బుధవారం, తదియ | స్వాతి, ఉ.8.50 అన్నప్రాసన, బారసాల, నామకరణం, కేశఖండన, శుభకార్యాలు. |
| 30.09.22 శుక్రవారం, పంచమి | అనూరాధ, ఉ.9.40 శుక్రవారం, చతుర్దశి, ధనిష్ఠ. |
| 02.10.22 ఆదివారం, సప్తమి, | మూలా ఉ.8.42 శుక్రవారం, చతుర్దశి, ధనిష్ఠ. |
| 03.10.22 సోమవారం, (అష్టమి దుర్గా) | పూర్వాషాఢ, ఉ.9.00 నుండి 10.30 దేవిపూజలు. |
| 05.10.22 బుధవారం, విజయదశమి | శ్రవణా మ॥12.41 ని॥లకు విజయ ముహూర్తము, శమిపూజ, కలశ ఉద్వాసన. |
| 06.10.22 గురువారం, దశమి | మఖ సా॥3.40 ని॥లకు శుభకార్యాలు |
| 23.10.22 ఆదివారం, త్రయోదశి | ఉత్తర, ఉ.8.15 ని॥ శుభసమయం. |

### కార్తీకమాసం

| | |
|---|---|
| 26.10.22 బుధవారం, పాడ్యమి | స్వాతి, ఉ. 9.40 ని॥లకు అన్నప్రాసన, వ్యవసాయం, సమస్త కార్యాలు. |
| 28.10.22 శుక్రవారం, తదియ | అనూరాధ ఉ.9.52 ని॥లకు అన్నప్రాసన, వ్యవసాయం, సమస్త కార్యాలు. |
| 29.10.22 శనివారం, చవితి | జ్యేష్ఠ ఉ.7.40 ని॥లకు నాగులచవితి, పుట్టపూజ. |
| 03.11.22 గురువారం, దశమి | శతభిషం, ఉ.9.50 ని॥లకు అన్నప్రాసన, శుభకార్యాలు. |
| 10.11.22 గురువారం, బ॥ విదియ | రోహిణి ఉ.8.15 ని॥లకు అన్నప్రాసన, శుభకార్యాలు. |
| 19.11.22 శనివారం, దశమి | ఉత్తరా ఉ.10.45 ని॥లకు అన్నప్రాసన, శుభకార్యాలు. |
| 20.11.22 ఆదివారం, ఏకాదశి | హస్త, ఉ.11.05 ని॥లకు అన్నప్రాసన, శుభకార్యాలు. |

### మార్గశిరమాసం

| | |
|---|---|
| 24.11.22 గురువారం, పాడ్యమి | అనూరాధ ఉ.8.20 ని॥లకు అన్నప్రాసన, శుభకార్యాలు. |
| 26.11.22 శనివారం తదియ | మూలా ఉ.8.40 ని॥లకు అన్నప్రాసన, శుభకార్యాలు. |
| 28.11.22 సోమవారం, పంచమి | ఉత్తరాషాఢ, ఉ.9.50 ని॥లకు అన్నప్రాసన, శుభకార్యాలు. |
| 30.11.22 బుధవారం, సప్తమి | శతభిషం ఉ.8.35 ని॥లకు అన్నప్రాసన, శుభకార్యాలు. |
| 01.12.22 గురువారం, అష్టమి | శతభిషం మూఢమి పూరి (శుక్రమౌఢ్యమి త్యాగం) |
| 03.12.22 శనివారం ఏకాదశి | రేవతి, కన్యాలగ్నం రాత్రి 1.55 ని॥లకు గృహప్రవేశం. |
| 07.12.22 బుధవారం పూర్ణిమ | రోహిణి, కన్యాలగ్నం, రాత్రి 1.40 ని॥లకు గృహప్రవేశం. |
| 08.12.22 గురువారం పూర్ణిమ | రోహిణి, ధనుర్లగ్నం ఉ॥ 8.30 ని॥లకు వివాహం, గృహారంభం, గృహప్రవేశం, అన్నప్రాసన. |
| 08.12.22 గురువారం, బ॥ పాడ్యమి | మృగశిర, కన్యాలగ్నం, రా. 1.28 ని॥లకు వివాహం, గృహారంభం, గృహప్రవేశం, అన్నప్రాసన. |

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

11.12.22 ఆదివారం, తదియ — పునర్వసు మీనలగ్నం మ॥12.40 ని॥లకు గృహప్రవేశం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం.

15.12.22 గురువారం, సప్తమి, — పుబ్బ, ధనుర్లగ్నం ఉ॥ 8.16 ని॥లకు క్రయవిక్రయాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం.

17.12.22 శనివారం, దశమి — హస్త, కన్యాలగ్నం రా॥ 12.46 ని॥లకు గృహప్రవేశం, వివాహం.

18.12.22 ఆదివారం, ఏకాదశి — చిత్త, సింహలగ్నం రా॥ 11.26 ని॥లకు గృహప్రవేశం, గర్భాదానం, వివాహం.

**పుష్యమాసం**

25.12.22 ఆదివారం, విదియ — ఉత్తరాషాఢ, మీనలగ్నం ఉ॥ 11.47 ని॥లకు క్రయవిక్రయ, వ్యాపారాదులు.

29.12.22 గురువారం, సప్తమి — పూర్వాభాద్ర నక్షత్రం, మీనలగ్నం ఉ॥ 11.21 ని॥లకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, క్రయవిక్రయాదులు.

01.01.23 ఆదివారం, దశమి — అశ్విని, కుంభలగ్నం ఉ॥10.05 ని॥లకు వ్యాపార క్రయ విక్రయాలు.

04.01.23 బుధవారం, త్రయోదశి — రోహిణి, కుంభలగ్నం ఉ॥ 10.16 ని॥లకు క్రయవిక్రయాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన.

14.01.23 శనివారం, సప్తమి, — హస్త, మీనలగ్నం ఉ॥ 10.46 ని॥లకు క్రయవిక్రయ, వ్యాపారాదుల, అక్షరాభ్యాసం, అన్నప్రాసన, విద్యారంభం.

**మాఘమాసం**

25.01.23 బుధవారం, పంచమి — ఉత్తరాభాద్ర నక్షత్రం, కన్యాలగ్నం, రా॥ 10.35 ని॥లకు వివాహం, గృహప్రవేశం, గర్భాదానం, ధనుర్లగ్నం తె॥ 5.24 ని॥లకు గృహప్రవేశం.

26.01.23 గురువారం, పంచమి — ఉత్తరాభాద్ర, మీనలగ్నం ఉ॥ 9.32 ని॥లకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, వ్యాపారం, క్రయవిక్రయాలు, ఉపనయనం, వివాహం, గృహారంభం, గృహప్రవేశం. మిథునలగ్నం సా॥ 4.18 ని॥లకు వ్యాపారం, క్రయవిక్రయాలు.

27.01.23 శుక్రవారం, సప్తమి — రేవతి, మిథునలగ్నం సా॥ 4.32 ని॥లకు వ్యాపారం, క్రయవిక్రయాలు, అక్షరాభ్యాసం, వివాహం, శంఖుస్థాపన, గృహారంభం, గృహప్రవేశం, ధనుర్లగ్నం తె॥ 5.18 ని॥లకు

28.01.23 శనివారం, సప్తమి — అశ్విని, మీనలగ్నం, ఉ॥ 8.50 ని॥లకు ఉపనయనం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం, వివాహం, శంఖుస్థాపన.

01.02.23 బుధవారం, ఏకాదశి — మృగశిర, మీనలగ్నం ఉ॥ 9.05 ని॥లకు గృహారంభం, అక్షరాభ్యాసం, అన్నప్రాసన, వివాహం, గృహప్రవేశం.

03.02.23 శుక్రవారం, త్రయోదశి — పునర్వసు, మీనలగ్నం ఉ॥9.26 ని॥లకు గృహప్రవేశం, గృహారంభం.

05.02.23 ఆదివారం, పౌర్ణమి — పుష్యమి, మీనలగ్నం ఉ॥ 9.26 ని॥లకు వ్యాపారాదులు, క్రయవిక్రయాదులు, ఉపనయనం, దేవతాప్రతిష్ఠ, మంత్రోపదేశం.

10.02.23 శుక్రవారం, పంచమి — హస్త, మిథునలగ్నం సా॥ 3.22 ని॥లకు పెళ్ళిచూపులు, నిశ్చితార్థం, గృహప్రవేశం.

15.02.23 బుధవారం, దశమి — మూలా, కన్యాలగ్నం రా॥ 8.06 ని॥లకు గృహప్రవేశం, వివాహం, గర్భాదానం.

**ఫాల్గుణమాసం**

24.02.23 శుక్రవారం, పంచమి — అశ్విని, మీనలగ్నం ఉ॥ 7.26 ని॥కు వ్యాపారాదులు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం, ఉపనయనం, దేవతాప్రతిష్ఠ, వివాహం, శంఖుస్థాపన, గృహప్రవేశం. కన్యాలగ్నం రా॥ 8.32 ని॥లకు గృహప్రవేశం, వివాహం, గర్భాదానం. ధనుర్లగ్నం తె॥ 3.22 ని॥లకు వివాహం, గృహప్రవేశం.

01.03.23 బుధవారం, దశమి — మృగశిర, మీనలగ్నం ఉ॥ 7.46 ని॥లకు వివాహం, గృహప్రవేశం, గృహారంభం.

11.03.23 శనివారం, పంచమి — స్వాతి, ధనుర్లగ్నం రా॥ 2.25 ని॥లకు వివాహం, గృహప్రవేశం. మకరలగ్నం తె॥ 3.23 ని॥లకు గృహప్రవేశం, గృహారంభం, వివాహం.

* * * * *

**వివాహాది శుభకార్యాలలో సుగంధసిద్ధగంధాక్షితలను ఉపయోగించండి.**

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

# శ్రీ శుభకృత్ నామ సంవత్సర పండుగలు

## ఏప్రిల్ - 2022

02 శ్రీ శుభకృత్‌నామ సం॥ర ఉగాది
05 బాబు జగ్జీవన్ రావు జయంతి
10 శ్రీరామనవమి
12 మతత్రయ ఏకాదశి
13 ప్రణీత నది పుష్కరాలు ప్రారంభం
14 అంబేద్కర్ జయంతి అశ్వినికార్తె
16 ఒంటిమిట్ట కోదండరామస్వామివారి కళ్యాణం
17 ఈస్టర్ సండే
26 వరూధిని ఏకాదశి
28 వరాహ జయంతి
29 మాసశివరాత్రి

## మే - 2022

01 కార్మిక దినోత్సవం
03 పరశురామ జయంతి, రంజాన్
04 డొల్లుకర్తరి ప్రారంభం
06 శంకరజయంతి
08 భానుసప్తమి
11 కృత్తిక కార్తె, నిజకర్తరి ప్రారంభం
12 మతత్రయ ఏకాదశి కళ్యాణం
14 నృసింహ జయంతి
16 బుద్ధ పూర్ణిమ
19 సంకష్టహర చతుర్థి
22 భానుసప్తమి
25 హనుమజ్జయంతి,
25 అపర ఏకాదశి
25 రోహిణి కార్తె
26 మతత్రయ ఏకాదశి
28 మాసశివరాత్రి

## జూన్ - 2022

02 తెలంగాణ అవతరణ దినోత్సవం
08 మృగశిర కార్తె
09 దశహర వ్రతం
10 నిర్జల ఏకాదశి
మతత్రయ ఏకాదశి
11 కూర్మ జయంతి
14 ఏరువాక పూర్ణిమ
22 ఆరుద్ర కార్తె
24 మతత్రయ ఏకాదశి
27 మాసశివరాత్రి
28 వటసావిత్రి వ్రతం

## జూలై - 2022

01 పూరీజగన్నాథ రథోత్సవం
04 స్కంద పంచమి
05 కుమార షష్ఠి
06 పునర్వసు కార్తె
10 తొలి ఏకాదశి, బక్రీద్
13 వ్యాసపౌర్ణమి (గురు)
17 సికింద్రాబాద్ మహాకాళి జాతర
17 దక్షిణాయన పుణ్యకాలం
20 పుష్యమి కార్తె
24 మతత్రయ ఏకాదశి
26 మాసశివరాత్రి
29 శ్రావణమాసం ప్రారంభం

## ఆగష్టు - 2022

01 నాగుల చవితి (నాగ చతుర్థి)
05 వరలక్ష్మీ వ్రతం
08 పుత్రద ఏకాదశి
09 మొహరం
10 వరాహ జయంతి
12 రాఖీ పౌర్ణిమ
15 స్వాతంత్ర్య దినోత్సవం
17 మఖ కార్తె
19 శ్రీకృష్ణాష్టమి
22 అజ ఏకాదశి
25 మాసశివరాత్రి
27 పోలాల అమావాస్య
30 బలరామ జయంతి
31 వినాయక చవితి,
31 పుబ్బ కార్తె

## సెప్టెంబరు - 2022

02 సూర్య జయంతి
06 పరివర్తన ఏకాదశి
09 అనంత పద్మనాభ వ్రతం
10 మహాలయపక్షాలు ప్రారంభం
12 ఉండ్రాళ్ళతద్దె
13 ఉత్తర కార్తె
17 శుక్రమౌఢ్యమి ప్రారంభం
21 మతత్రయ ఏకాదశి
24 మాసశివరాత్రి
25 మహాలయ అమావాస్య
26 దేవీనవరాత్రులు ప్రారంభం
27 హస్త కార్తె

## అక్టోబరు - 2022

02 భానుసప్తమి
మూలా (సరస్వతి), గాంధి జయంతి
03 దుర్గాష్టమి
04 మహార్నవమి, బతుకమ్మ పండగ
05 విజయదశమి
06 మతత్రయ ఏకాదశి
08 మిలాద్-ఉన్-నబి
11 చిత్త కార్తె
12 అట్లతద్ది
13 సంకటహర చతుర్థి
16 మార్కండేయ జయంతి
21 రమా ఏకాదశి
22 శనిత్రయోదశి
23 మాసశివరాత్రి
24 దీపావళి
25 సూర్యగ్రహణం
26 కార్తీకం ప్రారంభం
27 భగినీహస్త భోజనం
28 నాగులచవితి

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## నవంబరు - 2022

03 యజ్ఞవల్క్య జయంతి
04 మతత్రయ ఏకాదశి
05 చిల్కు ద్వాదశి
06 విశాఖ కార్తె
07 జ్వాలా తోరణం
07 కార్తీక పౌర్ణమి
08 చంద్రగ్రహణం, గురునానక్ జయంతి
20 మతత్రయ ఏకాదశి
20 అనురాధ కార్తె
22 మాసశివరాత్రి
22 కృష్ణాంగారక చతుర్దశి
29 సుబ్రహ్మణ్య షష్ఠి
30 కాలభైరవాష్టమి

## డిసెంబరు - 2022

01 శుక్రమౌఢ్యమి త్యాగం
03 మతత్రయ ఏకాదశి, జ్యేష్ఠ కార్తె
04 గీతాజయంతి
05 హనుమత్ వ్రతం
07 దత్త జయంతి
09 పరశురామ జయంతి
11 సంకటహర చతుర్థి
16 ధనుర్మాస ప్రారంభం
16 మూల కార్తె, కాలభైరవాష్టమి
04 మతత్రయ ఏకాదశి
22 మాసశివరాత్రి
25 క్రిస్మస్
29 పూర్వాషాఢ కార్తె

## జనవరి - 2023

01 ఆంగ్ల సంవత్సరాది
02 ముక్కోటి ఏకాదశి
14 భోగి,
15 మకర సంక్రాంతి
16 కనుమ
18 మతత్రయ ఏకాదశి
20 మాసశివరాత్రి
26 శ్రీ పంచమి, వసంతపంచమి
28 రథసప్తమి

## ఫిబ్రవరి - 2023

01 భీష్మ ఏకాదశి
05 మాఘపూర్ణిమ
09 సంకటహర చతుర్థి
16 సర్వైకాదశి
18 మహాశివరాత్రి

## మార్చి - 2023

04 శనిత్రయోదశి
07 హోళి
10 సంకటహర చతుర్థి
20 మాసశివరాత్రి
22 శ్రీ శోభకృత్‌నామ సంవత్సర ఉగాది



## ప్రయాణమునకు ఆనందాది యోగములు

| ఆది | సోమ | మంగ | బుధ | గురు | శుక్ర | శని | యోగః | రో॥లు | యోగము |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అశ్వి | మృగ | ఆశ్లేష | హస్త | అనూ | ఉ.షా | శత | ఆనందః | 15 | కార్యసిద్ధి |
| భర | ఆర్ద్ర | మఘ | చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా | కాలదండ | 27 | కార్యసిద్ధి |
| కృత్తి | పున | పుబ్బ | స్వాతి | మూల | శ్రవ | ఉ.భా | ధూమ్రః | 8 | ధననష్టం |
| రోహి | పుష్య | ఉత్తర | విశా | పూ.షా | ధని | రేవతి | ధాత్రీ | 4 | కార్యసిద్ధి |
| మృగ | ఆశ్లే | హస్త | అనూ | ఉ.షా | శత | అశ్వి | సౌమ్యః | 30 | సర్వసౌఖ్యం |
| ఆర్ద్ర | మఘ | చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా | భర | ధ్వాంక్ష | 5 | కార్యహాని |
| పున | పుబ్బ | స్వాతి | మూల | శ్రవ | ఉ.భా | కృత్తి | ధ్వజ | 10 | కార్యసిద్ధి |
| పుష్య | ఉత్తర | విశా | పూ.షా | ధని | రేవ | రోహి | శ్రీవత్స | 3 | లాభం |
| ఆశ్లే | హస్త | అనూ | ఉ.షా. | శత | అశ్వి | మృగ | వజ్రః | 2 | కార్యహాని |
| మఘ | చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా | భర | ఆర్ద్ర | ముద్గర | 1 | కలహం |
| పుబ్బ | స్వాతి | మూల | శ్రవ | ఉ.భా | కృత్తి | పున | ఛత్ర | 3 | స్త్రీ లాభం |
| ఉత్తర | విశా | పూ.షా | ధని | రేవ | రోహి | పుష్య | మిత్రమ్ | 5 | మిత్రలాభం |
| హస్త | అనూ | ఉ.షా | శత | అశ్వి | మృగ | ఆశ్లే | మానస | 2 | కార్యలాభం |
| చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా | భర | ఆర్ద్ర | మఘ | పద్మః | 1 | ఐశ్వర్యప్రదం |
| స్వాతి | మూల | శ్రవ | ఉ.భా | కృత్తి | పున | పుబ్బ | లంబః | 3 | కష్టం నష్టం |
| విశాఖ | పూ.షా | ధని | రేవ | రోహి | పుష్య | ఉత్తర | ఉత్పాత | 4 | ద్రవ్యనాశం |
| అనూ | ఉ.షా. | శత | అశ్వి | మృగ | ఆశ్లే | హస్త | మృత్యుః | 10 | సర్పదర్శనం |
| జ్యేష్ఠ | అభి | పూ.భా. | భర | ఆర్ద్ర | మఘ | చిత్త | కాల | 5 | అవమానం |
| మూల | శ్రవ | ఉ.భా | కృత్తి | పున | పుబ్బ | స్వాతి | సిద్ధః | 7 | కార్యసిద్ధి |
| పూ.షా | ధని | రేవ | రోహి | పుష్య | ఉత్తర | విశా | శుద్ధి | 6 | పనియగును |
| ఉ.షా | శత | అశ్వి | మృగ | ఆశ్రే | హస్త | అనూ | అమృతమ్ | 2 | కార్యసిద్ధి |
| అభి | పూ.భా | భర | ఆర్ద్ర | మఘ | చిత్త | జ్యేష్ఠ | ముసల | 8 | దుఃఖం |
| శ్రవ | ఉ.భా. | కృత్తి | పున | పుబ్బ | స్వాతి | మూల | గదా | 40 | చెరుపు |
| ధని | రేవ | రోహి | పుష్య | ఉత్తర | విశా | పూ.షా | మాతంగః | 2 | అశ్వ లాభం |
| శత | అశ్వి | మృగ | ఆశ్లే | హస్త | అనూ | ఉ.షా | రాక్షసః | 9 | మిత్రకలహం |
| పూ.భా | భర | ఆర్ద్ర | మఘ | చిత్త | జ్యేష్ఠ | అభి | చరః | 8 | దుర్వార్తలు |
| ఉ.భా | కృత్తి | పున | పుబ్బ | స్వాతి | మూల | శ్రవ | స్థిర | 3 | మిశ్రమలాభం |
| రేవ | రోహి | పుష్య | ఉత్తర | విశా | పూ.షా | ధని | వర్ధమానః | 10 | శివదర్శనం |

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## అమంగళమైన చేష్టలు

F బొట్టులేకుండా ఉండటం (అధికారం ఆచారం కలిగినవాళ్ళు)

F కాటుక పెట్టుకోకపోవడం (అధికారం, ఆచారం కలిగినవాళ్ళు)

F గడపలపై కూర్చోవటం.

F జుట్టు ముడి వేసుకుని పత్తనాలు.

F నాలుకతో తడిచేసి బొట్టు పెట్టుకోవడం.

F ఎడమ చేతితో పిల్లలను కొట్టటము (కుడి చేత్తో కొడితే శుభమని అర్థం కాదు).

F స్నానం చేసి విడిచిన బట్టలు కట్టుకోవటము (ఉతికిన బట్టలు ఉండి కూడా).

F రాత్రిపూట ఇళ్ళు చిమ్మటం, అన్నం ఎత్తి పడవేయటము.

F కూర్చున్న కుర్చీల క్రింద, పీటలక్రింద నీళ్ళు చిమ్మటం (పోయటం)

F కాళ్ళు దాటుకుంటూ వెళ్ళటం (నడవటం).

F రోళ్ళు, రోకలిబండ, పాత్రలు కడగకుండా ఉంచటం.

F చీకట్లో భోజనం చేయటం, కాళ్ళు కడుక్కోకుండా భోజనం చేయటం.

F భోజనం చేసి స్నానం చేయటం, సహపంక్తి భోజనాలలో మధ్యలో లేచిపోవటం.

F భోజనం వడ్డించిన తర్వాత ఆలస్యంగా – భోజనానికి రావడం (అన్నం మనిషి కొరకు ఎదురు చూడకూడదు)

F అన్నం తింటూ చేతులు నాక్కోవటం.

F బుసలు కొడుతూ కాఫీ, టీ వంటివి త్రాగటం.

F అదేపనిగా కాళ్ళు ఊపడం.

F ఒళ్ళో కంచం పెట్టుకుని భోజనం చేయటం.

F అన్నం చిన్నముద్దలుగా చేసి గాలిలో ఎగరవేస్తూ నోటితో లాఘవంగా పట్టుకొని తినడం.

F మంగళ సూత్రములతో నారింజ, బత్తాయి వంటి పండ్లను కోయుట. (మంగళ సూత్ర లోహము నిత్య ఉపయోగార్థమైన వస్తువు కాదు. పవిత్రతకు మాంగల్యానికి చిహ్నము).

F మంచము మీద కూర్చుని భోజనం చేయటము.

F దీపారాధనకు ఒక్కటే వత్తి వెలిగించటము, దీపాన్ని నోటితో ఊది ఆర్పివేయటం.

F అదేపనిగా ఉమ్మి వేయటం, పళ్ళు కుట్టుకోవడం, చెవులలో పుల్లలు పెట్టి కెలకటం, గోళ్ళు కొరకటం, కనుబొమ్మలు కత్తిరించుకొనుట (రంగస్థల కళాకారులు కానివారు).

F రొమ్ము మీద వెంట్రుకలు కత్తిరించుకొనుట (రంగస్థల కళాకారులు కానివారు). మిట్టమధ్యాహ్నం స్నానం చేయుట.

పై లక్షణాలు రాహుగ్రహ ప్రభావము వల్ల సంప్రాప్తిస్తాయి. ఇవన్నీ అమంగళము, అశుభములు అయిన పద్ధతులు. జాతకరీత్యా రాహువు స్థితి బాగుగా లేనప్పుడు ఇలాంటివి చేయటం జరుగుతుంది. ఇలాంటి పనులు దరిద్రానికి హేతువని గుర్తించాలి. రోగం వచ్చినప్పుడు మంచం మీద కూర్చొని భోజనం చేయటం. వృత్తిరీత్యా రంగస్థల కళాకారుల కనుబొమ్మలు, రొమ్ముల మీద వెంట్రుకలు కత్తిరించుకోవటం, గుడ్డలు వేరువి లేక స్నానాంతరము విడిచిన వస్త్రములు తిరిగి ధరించటము, ఇలాంటివి గత్యంతరము లేనివి. ఆపద్ధర్మము. వీటితో ఏ సంబంధము లేకుండా చేసే పనులు మాత్రము లక్ష్మీప్రదమైనవి కావు.

## గ్రహణాలు – గమనికలు సూచనలు

F జన్మ నక్షత్రమందు గ్రహణము పట్టిన చూడరాదు. స్వరాశి యందు కాని, స్వనక్షత్రమందు గాని గ్రహణం పట్టిన యెడల 27 రోజుల లోపు గ్రహణ శాంతి చేయించవలెను.

F చంద్ర, రవి దశలు జరుగుచున్న సమయంలో గ్రహణం సంభవించిన జాతకుడు తప్పక శాంతి చేయించవలెను. లేని యెడల యోగభంగము, అరిష్టము.

F కర్కాటక లగ్నము వారు చంద్రగ్రహణం చూడరాదు.

F సింహలగ్నం వారు సూర్యగ్రహణం చూడరాదు. ఆ రోజు ఉపవాసం చేయవలెను.

F గ్రహణ సమయాన ఉపదేశమంత్రం, పున:శ్చరణ చేయనిచో తిరిగి ఉపదేశం పొందవలెను. మత విద్వేషాలు, అధికారంలోని వారికి సంకటము.

F గ్రహణ సమయంలో ఆహారం తీసుకొనరాదు. ధూమపానం, మద్యపానం, శృంగారం నిషేధములు. గర్భిణీ స్త్రీలు వెలుతురు లేని చోట స్థిరంగా పరుండి విశ్రాంతి తీసుకొని గర్భస్థ శిశువులను రక్షించెదను గాక.

F జ్యేష్ఠ కుమారుని జన్మ నక్షత్రము లేదా రాశియందు గ్రహణము పట్టిన తల్లిదండ్రులు చూడరాదు. ఇది ప్రబల అరిష్టము, అమంగళము.

F గ్రహణానంతరం రాహు–కేతు దశలు నడుస్తున్న ముగ్గురు లేక నలుగురు ఒకే వాహనంలో ప్రయాణించరాదు.

F గ్రహణం సంభవించిన నక్షత్రానికి – రవి లేక చంద్రునకు హోమ పూర్వకశాంతి సర్పసూక్త సహిత మహాన్యాస పూర్వక ఏకాదశరుద్రాభిషేకము చేయించాలి.

**కుజదోషం కొందరిపాలిట సమాధి. మరికొందరికి స్వయం ఉపాధి. అవమానంస పక్షపాత ధోరనిని కొన్నాళ్ళు సహించడం విజ్ఞుల లక్షణం. ఎల్లకాలం భరించడం అసమర్థత, దుష్టులను ప్రోత్సహించడం అవుతుంది.**

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## కేతుగ్రహ లక్షణ జాతకులు
## ప్రేమవివాహాది - విషయ ప్రస్తావన

వీరిది ప్రేమించే మనస్తత్వము. తాను ప్రేమించిన అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలని సాధారణంగా అందరూ ఆశపడినట్లే వీరు కూడా అనుకుంటారు. కేతుగ్రహ లక్షణ జాతకుడు ప్రేమిస్తాడు. కాని ఆ అమ్మాయి ఇతడిని ప్రేమించదు. ఆ విషయం తెలిసినా వీరు మాత్రం అంగీకరించరు. ఆ అమ్మాయి నుండి ఎదురయ్యే ప్రతి ఛీత్కారం వీరికి ప్రేమ కలాపాలుగానే అనిపిస్తుంది. నిన్ను నేను పెళ్ళి చేసుకోను. నా దృష్టిలో నువ్వు మనిషివే గాదు అని తెగేసి చెప్పినా వీళ్ళు వినిపించుకోకుండా వెంటబడతారు. వేచి వుంటారు, ప్రాధేయపడతారు. తెలిసిన వారందరితో రికమెండేషన్ చేయిస్తారు, పెళ్ళికోసం . ఆ పెళ్ళి జరగదు. అమ్మాయి వేరే వివాహం చేసుకొని పిల్లాపాపలతో కాలక్షేపం చేస్తూ సంవత్సరాలు దశాబ్దాలు గడిచినా, ఆ అమ్మాయి (అమ్మ) మీద వీరికి ప్రేమ చావదు. వేరే పెళ్ళి చేసుకోరు. అనారోగ్యం, ఉద్యోగం, చదువు, ధనం సమూలంగా నాశనమై బూడిదైన సరే ఏదో మూల కూర్చోని ఆ అమ్మాయి గురించి ఆలోచిస్తూ జీవితం వెళ్ళదీస్తుంటారు. ఇది ప్రబలమైన షండయోగము. కేతుగ్రహ నియంత్రణా అధికారం జాతకంలో ఏ మేరకు ఉంటే ఆ మేరకు దుష్ఫలితాలు ఈ 'వన్‌సైడ్ లవ్' వల్ల కలుగుతాయి. జీవితంలో అనేక కష్టాలకు అంకూరార్పణ ఇక్కడే జరుగుతుంది.

### సాధారణ లక్షణాలు

1. కేతుగ్రహ లక్షణ జాతకుడు ప్రేమించిన స్త్రీకి కొద్దికాలంలోనే (ఇతని ప్రేమకి విఘ్నం జరగాలి కనుక) వేరొకళ్ళతో వివాహం నిశ్చయమవుతుంది.
2. తాను ప్రేమించిన స్త్రీలలో ఏ ఒక్కరినీ వీరు వివాహం చేసుకోలేరు.
3. పెళ్ళి అనుకోకుండా జరిగి సంసార జీవితంలో పడతారు.
4. పెళ్ళికి, ఆటంకాలు, చావులు, తగాదాలు పెళ్ళిపీటల మీద ఆగిపోవడం, పరువు పోవడం.
5. అన్యోన్య దాంపత్యము, భార్య మాట వింటారు. భార్యదే పైచేయి.
6. భార్యపై వీరి కోపము, నిరాహారదీక్ష వరకే పరిమితం.
7. భార్యపట్ల అమిత గౌరవం, శ్రద్ధ, విధేయత వీరి లక్షణాలు.
8. వీరికి ఫోటోల పట్ల ఆసక్తి, అధికం, భార్యతో రకరకాల ఫోజులలో ఫోటోలు దిగి, వచ్చిన వాళ్ళందరికీ ఫోటో ఆల్బమ్స్ చూపిస్తుంటారు.
9. వివాహ దినాన్ని పరమపవిత్ర దినంగా భావించి ప్రచారం చేసుకుంటారు.
10. వంటలు చేయటంలో భార్యకు సహకరించుట, బయట జరిగిన విషయాలు అన్నియు భార్యకు తెలియజేయుట.
11. సతీసమేతంగా బయటకు రావడానికి సంకోచిస్తారు. ఓ విధమైన ఆత్మన్యూనతా భావం వీరికి వుంటుంది.
12. దేవుని ఫోటో మాదిరిగా, భార్య ఫోటో పర్సులో పెట్టుకొని ఆరాధించడం.
13. తాను ఆశించిన స్థాయిలో తన భార్య అందంగా లేదని, వీరి అంతరంగిక మదన సాధారణంగా

కళత్రవియోగం, అనారోగ్యం బలవంతపు బ్రహ్మచర్యము, వీరికి సంప్రాప్తించును. శుక్ర బలమును సప్తమాధిపతి బలమును కేతువు బలముతో బేరీజు వేసి, శుక్ర కేతువుస స్థితి ననుసరించి శని ద్రుక్‌బలమును, పరిశీలించి ప్రేమ సాఫల్యము, కళత్ర వియోగాది ముఖ్య విషయముల నిర్ణయము చేయవలెను. ఇట్టి కేతుగ్రహ జాతకుల పరస్త్రీ వ్యామోహము, గోప్యముగా వుండును. అత్యంత సన్నిహితులకు సైతం తెలియకుండా జాగ్రత్తపడతారు.

### మహా దేవుడు-వివిధ ద్రవ్యములతో అభిషేక ఫలములు

| | |
|---|---|
| ఆవుపాలతో | సర్వసౌఖ్యములు |
| ఆవు పెరుగు | ఆరోగ్య, బల,యశస్సులు |
| ఆవు నెయ్యి | ఐశ్వర్యవృద్ధి |
| మెత్తని పంచదార | దు:ఖనాశనము |
| తేనె | తేజోవృద్ధి |
| చెరకు రసము | ధనవృద్ధి |
| కొబ్బరి నీళ్ళు | సర్వసంపద వృద్ధి |
| భస్మ జలము | మహాపాపహరము |
| సుగంధోదకము | పుత్రలాభము |
| పుష్పోదకము | భూలాభము |
| బిల్వజలము | భోగభాగ్యములు |
| దూర్వోదకము | నష్టద్రవ్యప్రాప్తి |
| నువ్వుల నూనె | అపమృత్యుహరము |
| రుద్రాక్షోదకము | మహదైశ్వర్యము |
| సువర్ణజలము | దరిద్రనాశనము |
| అన్నము | రాజ్యప్రాప్తి, ఆయుర్వృద్ధి, సుఖజీవనము. |
| ద్రాక్షపండ్లరము | కార్యజయము |
| నేరేడు పండ్లరసము | వైరాగ్యము |
| కస్తూరి జలము | చక్రవర్తిత్వము |
| నవరత్న జలము | ధాన్యగృహ,గోప్రాప్తి |
| మామిడి పండ్ల రసము | దీర్ఘవ్యాధి నాశనము |
| పసుపునీళ్ళు | సౌభాగ్యమంగళప్రదము |

విశిష్ట ద్రవ్యములతో మహాదేవుని మీద మనస్సుపెట్టి అభిషేకించిన యెడల పైన చెప్పిన ఫలితములు తప్పక కలుగును. కాన ఎవరికి వారు వారి శక్త్యానుసారముగా పై ద్రవ్యములతో శివాలయంలో శివలింగాన్ని అభిషేకించి పై ఫలితములు పొందెదరుగాక.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## అంగారక - అనుగ్రహం

అంగారక గ్రహ అనుగ్రహం మానవ జీవితం మీద తిరుగులేని ముద్ర వేస్తుంది. ప్రతి మనిషి జీవితంలో సొంత ఇల్లు కనీస అవసరంగా మారింది. ఆ ఇల్లు కట్టుకోవడానికి కావలిసింది భూమి. భూమికి కారకుడు కుజుడు. భ సంపదల వల్ల అఖండ ఐశ్వర్యం లభించడానికి కుజుడే కారకుడు. వివాదంలో ఉన్న భూమిని లక్షల్లో కొని తదుపరి కోట్లలో లాభం పొందడానికి కారకుడు కుజుడే. అనేక పట్టణాలలో భూములు కొనుగోలు చేసి ఇళ్ళు కట్టించి అమ్మే వ్యాపారంలో కోటానుకోట్లు గడించడానికి కుజగ్రహ అనుగ్రహమే కారణం. నామమాత్రపు అద్దెకు 99 సంవత్సరాలు లీజుకు తీసుకుని అఖండమైన ధన సంపాదన పొందడానికి కుజుడే కారకుడు. ప్రభుత్వపరంగా నామమాత్రపు ధరలకు లేక ఉచితంగా విలువైన స్థలాన్ని పొందడం కూడా కుజగ్రహ అనుగ్రహమే. భూమి కొనుగోలుకు నామమత్రపు అడ్వాన్సు ఇచ్చి మారు బేరానికి అధిక రేట్లలో అమ్ముకొని ధనం సంపాదించడం శ్రమలేని పని. దీనికి కుజుడే కారకుడు. తనవి కాని భూమును ఆక్రమించి దొంగ దస్తావేజులు సృష్టించి సామూహికంగా అమ్మకాలు చేసి లాభం పొందడానికి అంగారకుడే కారుకుడు. కుజగ్రహ జాతకులు బంగారాన్ని అయినా వదులుకుంటారు గాని గజం స్థలాన్ని మాత్రం వదులుకోరు. దీర్ఘకాలికంగా కోర్టులలో నలిగిన అఖండ భూమి సంపద తీర్పుల ద్వారా స్వంతం కావడం అంఘారక గ్రహ అనుగ్రహమే. లిటిగేషన్‌లో ఉన్న భూమిని ఇతరులను నమ్మించి అమ్మడం కూడా కుజగ్రహ జాతకులకే చెల్లుతుంది.

. ఈ గ్రహ అనుగ్రహం వల్ల రాత్రికి రాత్రి జీవన రేఖ మారిన వాళ్ళు కోకోల్లలు. సంతకం చేయడం కూడా రాని వీళ్ళ దగ్గర మేధావులు, విద్యావంతులు చేతులు కట్టుకొని, జీతం కోసం పనిచేస్తారు. వేలాది ఎకరాలు బినామీ పేర్లమీద స్వంతం చేసుకోవడం కుజగ్రహ జాతకుల లక్షణం. తాను అనుకున్న భూమిని సాధించడానికి సామదాన భేదదండోపాయాలను ఉపయోగిస్తారు. అవసరమాతే ప్రాణాలు తీయడానికి ఎంతమాత్రం వెనుకాడరు. ఒకసారి వీళ్ళ సంపాదన భూముల ద్వారా మొదలైతే ఆపడం ఎవ్వరి తరం కాదు. స్వయం కృతాపరాధాలు, అత్యాశ వల్లనే వీరు దెబ్బతింటారు. వ్యాపారం నిజాయితీగా చేసే వాళ్ళ సంఖ్య తక్కువ. 'కుజగ్రహం గురువుతో కలిసి లేక గురుగ్రహ నియంత్రణలో ఉంటే నీతిగా – నిజాయితీగా స్థిరంగా భూమి వ్యాపారాలు చేస్తారు.' లేని పక్షంలో నాసిరకం కట్టడాలు కట్టడం, ఎక్కువ ధరకు అమ్మడం చేస్తారు. చెప్పేదానికి, కట్టేదానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. కంట్రాక్టు పనులలో కూడా నిజాయితీ ఉండదు. కూలిపోయే కట్టడాలు కట్టడంలో ప్రథమస్థానంలో ఉంటారు కుజగ్రహ జతాకులు. పనులు చూడడానికి, కాగితాల మీద పనులు బాగుంటాయి.

వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుంది. అందువల్ల ఎంతమంది ప్రత్యక్షంగా, పరోక్షంగా నష్టపోయినా వీళ్ళు పట్టించుకోరు. ఆంధ్రప్రదేశ్‌లో అంతగా పేరు లేని ఓ గ్రామంలో ఓ యువకుడు (సాంబశివరావు) జీవనం సాగక, వ్యవసాయంలో నష్టం వచ్చి పట్టణం చేరాడు. రోడ్డు పక్కన ఓ చిన్న కాకా హోటల్ నడుపుకుంటూ కాలక్షేపం చేస్తున్నాడు. తిండి గడవడం కష్టంగా ఉంది. ప్రొద్దుటి నుంచీ సాయంత్రం వరకు హోటల్ చాకిరీ తర్వాత సరుకులు తెచ్చుకోవడం, రాత్రి పొద్దుబోయి పడుకొని తెల్లవారు జామున లేచి పిండి రుబ్బుకోవడం, ఉదయానికే అన్నీ సిద్ధం చేసుకులని వ్యాపారం ప్రారంభించడం ఇలా పడుతూ లేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. సాంబశివుడు జాతకంలో కుజుడు ఉచ్ఛస్థితిలో గురుగ్రహ దృష్టి కలిగి ఉన్నాడు. సాంబశివరావుకి ఊళ్ళో పనికిరాని భూమి ఓ పదిహేను ఎకరాలు ఉంది. దానిని కవులుకు తీసుకునే నాధుడు కూడా లేక వదిలేసి పట్టణం వచ్చాడు. ఒకరోజు రాత్రికి రాత్రి ఆ పొలాలకు అదృష్టం పట్టింది. వాళ్ళ వూరు కార్పోరేషన్‌లో కలిసింది. అక్కడ స్థానిక పరిస్థితుల వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరు అందుకుంది.

ఎకరం 2 కోట్ల రూపాయలకు బ్రతిమిలాడి, పోటీపడి కొన్నారు. సాంబశివుడికి జీవనరేఖ మారింది. పెద్ద హోటల్ లీజుకు తీసుకున్నాడు. గ్రానేట్స్ వ్యాపారం, వస్త్ర వ్యాపారం, రైస్ మిల్లు ప్రారంభించాడు. ఆర్థికస్థితిని బట్టి ఇంతకన్నా ధనవంతుల కుటుంబ నుండి సంబంధం కుదిరింది. దాంతో మామగారి ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారానికీ అధిపతి అయ్యాడు. మానవ జీవితంలో అంగారక గ్రహ అనుగ్రహం వల్ల అదృష్టం స్పష్టమయ్యేలా ఫలితాలనిస్తుంది. ఇది వాస్తవ జీవితంలో జరుగుతున్న సంఘటనల్లో ఒకటి మాత్రమే. కుజగ్రహం అనుకూలత లేని జాతకులు వివాదస్పద భూమిని కొని, సంపాదించినది, దానిమీద పెట్టి కోర్టుల చుట్టూ తిరుగుతారు. విలువైన భూమి అన్యాక్రాంతం అవుతుంది. ఇల్లు అద్దెకిస్తారు. అద్దె రాదు. వాళ్ళు ఖాళీ చేయరు. కష్టపడి కొనుగోలు చేసిన భూమి చాలా కాలం తర్వాత వేరేవాళ్ళదని తెలుస్తుంది. కుజగ్రహం అనుకూలంగా లేని కారణం చేత అవసరం లేకుండా తమకు ఉన్న భూముల్ని, ఇళ్ళను అమ్ముతారు. దానికి కూడా సమయం, సందర్భం ఉండదు. అమ్మాలి అనే ఆలోచన దానిని అమలు చేయడం మూడు దమ్మిడీలకు ఇళ్ళను, పొలాల్ని, స్థలాల్ని అమ్మేస్తారు.

పొలం కవులు రావడం లేదని, స్థలం వల్ల ఉపయోగం లేదని, ఇల్లు పాతబడిపోయి అద్దె రావడం లేదని, రిపేరు చేయించడానికి డబ్బులేదని, ఎందుకివన్నీ అనవసరంగా ! అమ్మి బ్యాంకులో వేస్తే వడ్డీ వస్తుంది. ఇదీ వీళ్ళు చెప్పే సమాధానం, చూపించే సాకులు. బ్యాంకులో డబ్బులు వేయరు. వేసినా తీసి ఖర్చు పెడతారు. అంతే కొంతకాలం తర్వాత అత్యంత విలువైనవి పోగొట్టుకున్నామని తెలుసుకుంటారు. అదృష్ట దేవత మొహాన తలుపులు వేశామని బాధపజతారు. కుజగ్రహం అనుకూలంగా లేనప్పుడు జాతకుడు స్థిరాస్తులు అమ్మేవరకు నిద్రపోడు. వాళఉ్ళ పుట్టిన సమయాన్ని బట్టి ఇతర వివరాలకు అనుసరించి కుజగ్రహం అనుకూలమా ! ప్రతికూలమా ! అని జ్యోతిష్కుడు నిర్ణయించి తగిన సలహాలు చెప్పాలి. ఇదే జ్యోతిష్య శాస్త్రం వల్ల కలిగే ప్రయోజనం. సాంబశివుని జాతకం చూసి పొలం అమ్మవద్దని జ్యోతిష్యశాస్త్రపరంగా సలహా ఇవ్వడం జరిగింది. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు.

## మహాతీర్థం పొడి

ఏ దేవుడికైనా, ఏ దేవతకైనా పూజ చేసేటప్పుడు మహాతీర్థం పొడి కొద్దిగా ఉపయోగించాలి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వన మూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితోచేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. ఇంతవరకు పూజా ద్రవ్యాలతో ఈ రకమైన తీర్థం రాలేదు. ప్రజలకు సౌలభ్యంగా ఉండడానికి పురాతన గ్రంథాలు పరిశీలించి ఇది తయారు చేయడమైనది. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. ఇష్టదేవతా అనుగ్రహం కలుగుతుంది.

## కిళ్లీ కొట్టు - ఏడంతస్తుల మేడ

కరువు కాటకాలు అధికం కావడంతో వలస వచ్చాడు పోతయ్య. జీవనం కోసం కిళ్లీ కొట్టు పెట్టాడు. అది కూడా చాలా చిన్నది. కిళ్లీకొట్టు పోతయ్యగా ఆ ప్రాంతంలో అందరికీ సుపరిచితుడే. కాలం గడుస్తుంది. పెళ్ళి చేసుకున్నాడు. కట్నంగా వచ్చిన 20 వేలతో వడ్డీ వ్యాపారం ప్రారంభించాడు. సంవత్సరం తిరక్కుండానే కిళ్ళీకొట్టు ఉన్నస్థలాన్ని (12గజాలు) కొనుక్కున్నాడు. బంధువర్గాన్ని కూడగట్టాడు. వడ్డీ వ్యాపారం ఉధృతం చేశారు. పది రూపాయల వడ్డీ ఆలస్యం చేస్తే అపరాధ రుసుముతో సహా వసూలు చేసేవాడు. డబ్బు చెల్లించలేని వాళ్ళ ఆస్తులు నామమాత్రపు ధరకు కొనుగోలు చేసేవాడు. ఎవరైనా ఎదురు తిరిగితే దౌర్జన్యం చేయడం, దేహశుద్ధి చేయడం, అతను కూడా తన్నులు తినడం పోలీస్ స్టేషన్లకు వెళ్ళడం షరామామూలుగా మారింది. వడ్డీ సామ్రాజ్యాన్ని బాగా విస్తరించి వడ్డీకి చక్రవడ్డీలు గుంజి, 7 అంతస్తుల కమర్షియల్ కాంప్లెక్స్ కట్టాడు. చిన్నపిల్లల కాలి పట్టాల దగ్గర నుండి ఏమైనాసరే తాకట్టు పెట్టుకోవడం వడ్డీలతో జనం నడ్డి విరవడం సర్వసాధారణమైంది. దీనికి తోడు అధికారుల మద్ధతుతో పేకట క్లబ్‌లో ఓడిపోయిన వాళ్ళు అప్పుకోసం పోతయ్యను ఆశ్రయించడం వాళ్ళ దగ్గర అయినకాడికి వడ్డీలు వసూలు చేయడం. మూడు పువ్వులు ఆరుకాయలుగా పోతయ్య జీవితం నడుస్తోంది. ఇళ్ళు స్వాధీనం చేసుకోవడం ఆస్తులు వ్రాయించుకోవడం, పోతయ్య దినచర్యలో ఓ భాగం. ఐదు సంవత్సరాల తర్వాత పట్టణంలో పోతయ్య ధనవంతుల్లో ఒకరు అయ్యారు. దౌర్జన్యం, రౌడీయిజంతో మంచి ప్రఖ్యాతి గాంచినాడు. పోతయ్యను పోతయ్య అని పిలిచే ధైర్యం ఎవరికీ లేదు. పోతయ్య గారు లేక పోతయ్య దొర అని పిలవడం అలవాటైపోయింది. మున్సిపల్ కాంట్రాక్టులు చేసి మరింత సంపాదించాడు. కాలం గడుస్తోంది. మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి. సాంకేతిక కారణాల వల్ల ఓ ముఖ్యమైన పార్టీ పోతయ్య గారికి టిక్కెట్ ఇచ్చింది. మున్సిపల్ అభ్యర్థిగా పార్టీ మీటింగ్ జరుగుతున్నప్పుడు ఒకళ్ళిద్దరు పోతయ్య దొరకు అడ్డు తగిలారు. తాము కూడా పోతయ్య సామాజిక వర్గానకి చెందిన వారమేనని మమ్మల్ని కాదని ఈ వలస పోతయ్యకు టిక్కెట్టు ఎలా ఇస్తారు ? ఎప్పుడైనా పార్టీ జండా కర్రపట్టుకున్నాడా ? పార్టీ కోసం ఎప్పుడైనా కష్టపడ్డాడా ? సంపాదించిన పాపిష్టిసొమ్ములో కాస్త ఎన్నికల చందా ఇచ్చాడు. ఇలా ఇచ్చిన వాళ్ళు ఎంతమందిలేరు ? అందరినీ కాదని వలస పోతయ్యకు టిక్కెట్టు ఎలా ఇస్తారు ? స్థానికులమైన మేము గాజులు తొడుక్కున్నామా ? పది సంవత్సరాలుగా పార్టీ జెండా కర్రబట్టుకొని ప్రజల్లో తిరిగి పార్టీని బ్రతికించడానికి కష్టపడ్డాము. పోతయ్య దొర ముందు అంత మాటలు (ఉన్నమాటలే) అంటే కుజగ్రహ జాతకుడైన పోతయ్య గారు ఊరుకుంటాడా ? ఎట్టి పరిస్థితుల్లోను ఊరుకోడు. పోతయ్య ఆగ్రహంతో రెచ్చిపోతాడు. పార్టీ జండా కర్ర ఇప్పుడు పట్టుకుంటానురా... 'టీ'కి డబ్బుల్లేని చచ్చు వెధవల్లారా ఏందిరా మీరు ఎలక్షన్లో గెలిచేది, నేను వలస వచ్చి ఈ ఊరినే బాగు చేశాన్రా, అయినా ఊరు మీ సొంతమేంట్రా ? నన్ను వలస వచ్చానంటార్రా. అంటూ పార్టీ జండా కర్ర పట్టుకొని విమర్శించిన వాళ్ళిద్దరినీ గొడ్డును బాదినట్లు బాదాడు. వాళ్ళ హాహాకారాలతో ఆ ప్రాంతం దద్ధరిల్లింది. అడ్డం తీయడానికి వెళ్ళి వాళ్ళకు కూడా కర్రదెబ్బలు బాగానే తగిలాయి. పోలీసులు ఎటో చూస్తూ పట్టించుకోనట్లు నటించారు. పోతయ్య దొర చేతి మహత్యం ఏమిటోగాని, విమర్శించిన వాళ్ళిద్దరూ పోతయ్యగారి అభ్యర్థిత్వాన్ని సమర్థిస్తూ మరుసటి రోజున పత్రికా ప్రకటనలు విడుదల చేశారు.

**నామినేషన్ ముహూర్తం -**

ఇక నామినేషన్ల ముహూర్తం రానే వచ్చింది. పోతయ్య గారికి ముహూర్తం పెట్టవలసిన బాధ్యత నాపైన పడింది. పుట్టిన సమయం, తేదీ, సంవత్సరం అన్నీ వాళ్ళమ్మగారు రాయించి పెట్టారట. ఆ వివరాలిచ్చి మంచి ముహూర్తం చూడండి పంతులుగారూ... తిరుగులేకుండా ఉండాలా... మంచి మెజారిటీ రావాలా... అసలు ఎలక్షనంతా మీరుపెట్టే ముహూర్తం పైనే ఆధారపడి ఉంది. జాతకం వేసి పరిశీలించి ముహూర్తం వ్రాసి ఇచ్చాను. పోతయ్య గారు మీతో ఒక్క నిమిషం వ్యక్తిగతంగా మాట్లాడాలి అన్నాను. పోతయ్య కనుసైగ చేసేటప్పటికి అందరూ ఇంట్లో నుండి రోడ్డు మీదకు వెళ్ళారు. చెప్పండి పంతులుగారూ.... ఏమైనా ప్రమాదం ఉందా ? ఎలక్షన్లో ఓడిపోతానా ? అని ఆత్రుతగా మెల్లగా అడిగారు. అబ్బే అదేం లేదు పోతయ్య గారు. నా మాట పూర్తిగాక ముందే చెప్పండి పంతులుగారూ మొహమాటపడకండి. శాంతులు యజ్ఞాలు చేయాలంటే చేపిద్దాం. పోతయ్యగారు మీరు నా మాట పూర్తిగా వినండ. మీరు గెలుస్తారు. మెజారిటీ మాత్రం చాలా తక్కువగా వస్తుంది. తర్వాత చెప్పలేదని నా మీద నిందలు వేయవద్దు. సంతోషంగా వెళ్ళారు పోతయ్య దొర. తర్వాత నింపాదిగా జాతకం పరిశీలిస్తే తిరుగులేని కుజగ్రహ ప్రభావం వల్లనే ఇవన్నీ సాధించాడని అర్థమయ్యింది. 250 ఓట్ల మెజార్టీతో పట్టణ మున్సిపల్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. వలస పోతయ్య. ఎలియాస్ పోతయ్య దొర. కుజగ్రహం అనుకూల ప్రభావం చేత ఊరుగాని ఊళ్ళో ప్రాంతంగాని ప్రాంతంలో జాతకులు రాణిస్తారు. 12 రాశులలో ఏ రాశిలో జన్మించినా కుజగ్రహ యోగ కారకుడైతే జాతకుడు తిరుగులేకుండా రాణిస్తాడు.


## యజ్ఞ-భస్మం

యజ్ఞయాగాది క్రతువులు చేయడం వల్ల విశేషమైన మేలు జరుగుతుందని పురాణాలు, వేదాలు చెబుతున్నాయి. సాక్షాత్తు శ్రీకృష్ణపరమాత్మ యాగాది క్రతువులు శుభఫలితాల గురించి భగవత్ గీతలో చెప్పియున్నాడు. ఖర్చుతో కూడుకున్న హోమ క్రతువులు అందరూ చేయలేరు. జాతకంలో గ్రహగతులు బాగా లేకపోతే హోమం చేసి ఆ దోషాలను నివారించవచ్చును. మహాపుణ్యక్షేత్రంలో 16 హోమ క్రతువులు చేసిన హోమ భస్మాన్ని మీకు అందిస్తున్నాము. దీనిని ధరించడం వల్ల యజ్ఞం చేసిన ఫలితం లభిస్తుంది. దీనిని ధరించి శుభ ఫలితాలు పొందండి. స్త్రీలు, పురుషులు, పిల్లలు అందరూ దీనిని ధరించవచ్చు.

## అష్టమూలికా గుగ్గిలం

పూజాకార్యక్రమంలోనూ, శుక్ర, శని, మంగళ వారాలలో ఇంట్లో గుగ్గిలం పొగవేయుట ఉత్తమము. ఇది దుష్ట శక్తులకు ఉద్వాసన. అపకారం చేసే క్రిమికీటకాదులు నశిస్తాయని సైంటిస్టులు కూడా అంటారు. సాధారణంగా ఉపయోగించే గుగ్గిలం కన్నా అష్టమూలికలతో మేళవించిన అష్టమూలికా గుగ్గిలం శ్రేష్ఠమైనది. వ్యాపార సంస్థలలోనూ, వాస్తు దోష పరిహారానికి ఈ గుగ్గిలం పొగ శ్రేష్ఠమైనది. తేడా స్పష్టంగా తెలుస్తుంది.

## గడపగౌరమ్మ

గడపగౌరమ్మ వాడేటప్పుడు ఇందులో సుమంగళీ పసుపు కలిపి ఉపయోగించాలి. ఈ రెండింటి కలయికే అపూర్వమైనది. గౌరీదేవి అనుగ్రహం వల్ల సంతాన పురోగతి కలుగుతుంది. మహాలక్ష్మీదేవి ఇంట్లో కాలుపెడుతుంది. శాశ్వతంగా మీ తరం ఉన్నన్నీనాళ్ళు మహాలక్ష్మీదేవి ఆశీస్సులు, అండదండలు మీకు లభిస్తాయి.

## శివజడ హెర్బల్ హెయిర్ ఆయిల్

శివజడ హెర్బల్ హెయిర్ ఆయిల్‌ని ఉపయోగించండి. కెమికల్స్‌కు మీ జుట్టును దూరంగా ఉంచండి. కెమికల్స్‌కు మీ జుట్టును బలిచేయకండి.

## సుమంగళి పసుపు

ఇది స్వచ్ఛమైన పసుపు. దీన్ని అన్ని శుభకార్యాలకు వినియోగించవచ్చు. నిత్యం వాడుకోవచ్చు. డూప్లికేట్ వస్తువులు ఆధ్యాత్మికరంగంలో ఒక అపశృతి. నూటికి నూరుపాళ్ళు స్వచ్ఛమైన, శుభప్రదమైన పసుపు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సుమంగళి పసుపును మీకు అందిస్తున్నాము. **ఆహార పదార్థాలలో ఉపయోగించరాదు.**

## లక్ష్మీ కటాక్షం

లక్ష్మీకటాక్షం ఒక విశిష్ఠమైన దేవతా వృక్షాల హోమభస్మం. అష్టలక్ష్మీ ఆవాసన చేసి పవిత్రమైన సమిధలతో స్వాతి నక్షత్రం రోజున హోమం చేస్తారు. ఆ హోమ భస్మంలో కొన్ని విశిష్ఠమైన ఆకర్షణీయమైన లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందే మూలికల భస్మాన్ని కలుపుతారు. లక్ష్మీకటాక్షం ముఖానికి రాసుకోవాలి. మామూలు పౌడర్ వాడుకున్నట్లుగా వాడుకోవచ్చు. దీనిని వాడటం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుంది.

## నాగసింధూరము

పవిత్రత, ఆకర్షణ ఉట్టిపడే కుంకుమ స్త్రీలు, పురుషులు, బాలబాలికలు ధరించదగినది. శుభప్రదమైనది. విజయప్రాప్తి కలుగుతుంది. నొసటన ఈ సింధూరం ధరించుట వల్ల శరీరములలోని అయస్కాంత శక్తి బయటకు పోదు. జ్ఞాపకశక్తి వర్చస్సు కలుగుతుంది. భృకుటి మధ్య, కంఠభాగమున ధరించవలెను. ఎదుటి వ్యక్తి దృష్టి మన మీద పడినప్పుడు దృష్టిదోషము తగిలిందంటారు. శాస్త్రీయంగా మన పెద్దలు చెప్పిన నరదృష్టికి స్పష్టమైన సమాధానములు లభిస్తాయి. కంటికి శక్తి ఉంది. అలాంటి కళ్ళు కలిగిన మానవుడు కోపం వచ్చినప్పుడు కళ్ళు ఎరుపెక్కుతాయి. సంతోషం కూడా కళ్ళలోనే కనిపిస్తుంది. దుఃఖం కూడా కళ్ళలోనే కనిపిస్తుంది. మానవుని మానసిక భావాలకు కళ్ళు ప్రత్యేక రూపాలు, నిదర్శనాలు. కొందరి కళ్ళు లేక కొందరి దృష్టి ఒకవ్యక్తి మీద పడినపుడు వాళ్ళ భావాలు అసూయపరమైనవా, అభిమానపూర్వకమైనవా అనే విషయం అలా ఉంచండి, కంటి దృష్టికి గల శక్తి చూపబడిన వ్యక్తి ముఖముపై ప్రభావము చూపుతుంది. కంటికి ఈ శక్తి ఉంది. కనుక ఇలాంటి దృష్టి నుండి నాగసింధూరం ధరించిన వారికి రక్షణ కలుగుతుంది, ముఖములో ఆకర్షణ కలుగుతుంది. ఈ నాగసింధూరంలో మారేడు సమిధలు, గంధపు చెక్కలు, సంజీవి చెక్క, భుజపత్రి, రత్నపురుషాకు, రుద్రజడ, దేవదారు సమిధలు, మారేడు కాయలు, ఎండు కొబ్బరి, చంద్ర సమిధలు మొదలగునవి ఆవు నెయ్యితో హోమం చేసి నాగసింధూరంలో మిశ్రమం చేస్తారు.

## సుగంధ సిద్ధగంధాక్షితలు

సుగంధ సిద్ధగంధాక్షితలు సర్వదేవతా ప్రీతికరమైనవి. పూజల్లో, శుభకార్యాలలో ఉపయోగించదగిన విశిష్ఠమైన అక్షింతలు. ఇవి మామూలు అక్షింతలకన్నా శుభప్రదమైనవి. మహాభారతంలో అర్జునుడు పాశుపతాస్త్రాన్ని, కర్ణుడు నాగాస్త్రాన్ని ఈ అక్షింతలతో పూజించారు. పవిత్రమైన దేవతా వృక్షాల బెరడుతో సుగంధద్రవ్యాలతో ఈ అక్షింతలు యజ్ఞశాలలో తయారుచేస్తారు. ఏ దేవతకైనా, ఏ దేవునికైనా ఈ అక్షింతలతో పూజించిన మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయని శాస్త్రకారుల ప్రభోదం.

## మహాతీర్థం పొడి

ఏ దేవుడికైనా, ఏ దేవతకైనా పూజ చేసేటప్పుడు మహాతీర్థం పొడి కొద్దిగా ఉపయోగించాలి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహా తీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వన మూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితోచేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. ఇంతవరకు పూజా ద్రవ్యాలతో ఈ రకమైన తీర్థం రాలేదు. ప్రజలకు సౌలభ్యంగా ఉండడానికి పురాతన గ్రంథాలు పరిశీలించి ఇది తయారు చేయడమైనది. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. ఇష్టదేవతా అనుగ్రహం కలుగుతుంది.

## రుద్రజడ


జుట్టుకు ఇది సంజీవని. జుట్టు రాలదు. బట్టతల రాకుండా నివారిస్తుంది. ఇది ప్రకృతి సిద్ధమైన వనమూలికలతో తయారు చేయబడినది.

## లక్ష్మీ ప్రమిదలు

మామూలు ప్రమిదలతో చేసిన దీపారాధన కన్నా లక్ష్మీ ప్రమిదలతో దీపారాధన చేస్తే లక్షరెట్లు ఎక్కువ ఫలితం ఉంటుంది. ఈ ప్రమిదలను ఒక నిమిషం నీళ్ళలో ముంచి తియ్యాలి. తరువాత నూనె పోసి దీపం వెలిగించాలి.

## కప్పు సాంబ్రాణి

గృహంలో గానీ, వ్యాపార ప్రదేశంలో గానీ గుగ్గిలం పొగ వేయడం ఒక మంచి సాంప్రదాయం. ప్రస్తుతం అంతా గ్యాస్ సిలెండర్ యుగం, ధూపంతో పొగ వేయాలంటే బొగ్గులు కావాలి. వాటిని నిప్పులతో రాజేసి దాని మీద గుగ్గిలం వేయాలి. ప్రస్తుత కాలమాన పరిస్థితులను బట్టి ఆచరణలో ఇది కష్టసాధ్యంగా మారింది. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మీ సౌకర్యార్థం స్వాతి హెర్బల్స్ వారు 'కప్పు సాంబ్రాణి'ని తయారు చేశారు. ఆవుపేడతో, అత్యుత్తమమైన పూజా ద్రవ్యాలతో ఎంతో పవిత్రంగా ఈ గుగ్గిలం తయారు చేయబడినది. కప్పులోనే ఈ గుగ్గిలం ఉంటుంది. దీన్ని అగ్గిపుల్లతో వెలిగిస్తే చాలు సుగంధ పరిమళాలు వెదజల్లుతుంది. ఇది ఎంతో సౌకర్యవంతమైనది, ఉపయుక్తమైనది, పవిత్రమైనది. కప్పు సాంబ్రాణీతో గానీ, అష్టమూలికా గుగ్గిలంతోగానీ ధూపం వేయడం చాలా మంచిది.




# జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానము - శ్రీకాళహస్తి



**ఆస్థాన సిద్ధాంతి - శ్రీ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు**

- శ్రీకాళహస్తి – పరమశివుడు స్వయంభువుగా వాయులింగమై వెలసిన ప్రసిద్ధ శైవ క్షేత్రం. బ్రహ్మదేవుడు కైలాస పర్వం నుండి ఒక భాగాన్ని తెచ్చి ఇక్కడ ప్రతిష్ఠించడం వలన ఈ క్షేత్రానికి దక్షిణ కైలాసం అని పేరు వచ్చింది. స్వర్ణముఖి నదీ తీరాన వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం. మూగజీవాలైన శ్రీ(సాలీడు), కాళ(సర్పము), హస్తి(ఏనుగు)లకు ముక్తిని ప్రసాదించిన క్షేత్రం.
- శ్రీ పార్వతీదేవి పరమశివుని ప్రార్థించి జ్ఞానాన్ని పొంది "శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక"గా పేరు పొంది భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న ముక్తి ధామం. జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యుల వారు ఈ క్షేత్రానికి విచ్చేసి అమ్మవారి సన్నిధిలో అర్ధమేరు శ్రీచక్రాన్ని, ఆలయం లోపల స్ఫటిక లింగాన్ని స్వయంగా ప్రతిష్ఠ చేశారు.
- తిన్నడు అను కిరాతకుడు భక్తితో పరమ శివునికి తన కన్నును సమర్పించి, భక్త కన్నప్పగా కీర్తింపబడ్డాడు. భక్తునికి మొదటి ప్రాధాన్యత అన్న నానుడి ప్రకారం శ్రీకాళహస్తి క్షేత్రము నందు భక్త కన్నప్ప స్వామి ప్రథమ పూజను అందుకుంటున్నాడు.
- రాహు–కేతు సర్పదోష నివారణ పూజలకు ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందినది. ఉదయం 6.00 గం॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ల వరకు రాహు–కేతు పూజలు జరుగును. పూర్తి వివరములు దేవస్థానము నందు పొందగలరు. ప్రతిరోజు నాలుగు సమయములందు రుద్రాభిషేకం జరుగును. సోమవారము (ఉదయం 5.00 గం॥, 6.00 గం॥, 10.00 గం॥లకు, సా॥ 4.00 గం॥లకు), మంగళ, బుధ, గురు, శుక్ర, శని, ఆది వారములలో (ఉ॥ 6.00 గం॥, 6.30 గం॥, 10.00 గం॥లకు, సాయంత్రం 4.00 గం॥లకు).
- శ్రీ జ్ఞానప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము నందు భక్తులకు ప్రతినిత్యం అన్నప్రసాద వితరణ జరుగును. రూ.1116/–లు, ఆ పైన వచ్చు విరాళములు శాశ్వత నిధికి డిపాజిట్ చేయబడును. విరాళములకు ఆదాయపు పన్ను మినహాయింపు కలదు. ANDHRA BANK, A/c. 051410100075977, Srikalahasthi Branch, IFSC Code : ANDB0000514
- సుదూర ప్రాంతముల నుండి వచ్చే భక్తులకు అన్ని వసతులతో కూడిన కాటేజీల నిర్మాణము దేవస్థానము చేపట్టినది. కాటేజి నిర్మాణ పథకమునకు భక్తుల నుండి విరాళములు స్వీకరించబడును. ANDHRA BANK, A/c. 051410011000001, Srikalahasthi Branch, IFSC Code : ANDB0000514
- ప్రతి సంవత్సరం అత్యంత వైభవముగా జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో "శ్రీకాళహస్తీశ్వర స్వామి – శ్రీ జ్ఞానప్రసూనాంబిక" అమ్మవార్ల రథోత్సవ వేడుక అంగరంగ వైభముగా నిర్వహించబడును. అశేష భక్త జనులతో రథోత్సవము మరియు నారద పుష్కరిణి నందు తెప్పోత్సవము జరుగును.
- శ్రీకాళహస్తి క్షేత్రములో గల కైలాసగిరికి ప్రతి సంవత్సరము కనుమ పండుగ రోజున మరియు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములో భాగంగా శ్రీ స్వామి, అమ్మవార్ల గిరి ప్రదక్షిణ కార్యక్రమము అత్యంత వైభవముగా జరుగును. ఈ గిరిప్రదక్షిణలో (23 కి.మీ) భక్తులు విశేషముగా తరలివచ్చెదరు.
- దేవస్థాన గోశాల నందు వేయి (1000) గోవుల సంరక్షణ జరుగుచున్నది. దేవాలయ ప్రాంగణములో గల సప్త గోకులము నందు భక్తులు గోపూజ నిర్వహించుకొనవచ్చును. గోశాల సమీపమున భరద్వాజ తీర్థం కలదు. గోసంరక్షణ ట్రస్టునకు విరాళములు ANDHRA BANK, A/c. 051410100159729, Srikalahasthi Branch, IFSC Code : ANDB0000514 నకు పంపగలరు.
- శ్రీకాళహస్తి క్షేత్రమునకు 8 కి.మీ. దూరములో ఆహ్లాదకరమైన అటవీ ప్రాంతములో, పర్వత శ్రేణులలో శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి వారు కొలువై ఉన్నారు. ఇచ్చట మార్కండేయ తీర్థం, శ్రీ మార్కండేయ స్వామి వారి ఆలయం కలవు.
- శ్రీ కాళహస్తి దేవస్థానమునకు 18 ఉపాలయములు మరియు దత్తత ఆలయములు కలవు. దేవస్థాన నిర్వహణలో 250 వసతి గదులు (ఏ.సి&నాన్ ఏ.సి గదులు), మూడు డార్మిటరీలు, రెండు కళ్యాణ మండపములు కలవు. ఈ దేవాలయాలు శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్ నుండి 3 కి.మీ. దూరములో కలదు. రైల్వేస్టేషన్ నుండి దేవస్థానమునకు ఉచిత బస్సు సౌకర్యము కలదు. తిరుపతి విమానాశ్రయం నుండి శ్రీకాళహస్తి క్షేత్రము 28 కి.మీ. దూరములో కలదు.

**Temple Website : https:///tms.ap.gov.in**




# శ్రీ గణపతి తాంబూల వ్రతము




ప్రతి మనిషి జీవితంలోనూ కొన్ని ఆశలు, ఆశయాలు ఉంటాయి. అవి నెరవేర్చుకోవడానికి శక్తి ఉన్నవాళ్ళు యజ్ఞయాగాది క్రతువులు చేస్తారు. అన్నదాన సత్రాలు కట్టిస్తారు. కానీ అందరూ ఇంత ఖర్చు పెట్టుకొని ఇలాంటి కార్యక్రమాలు చేసే అవకాశం ఉండకపోవచ్చు. ప్రతి ఒక్కరికి మేలు చేసేటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. ఇందులో ప్రధానమైనది శ్రీ గణపతి తాంబూల వ్రతం. దీనిని ప్రథమ తాంబూలం అనికూడా అంటారు. మీ ఇంట్లో మహా గణపతి స్వామికి అష్టమూలికా తైలంతో, గణపతికి అత్యంత ఇష్టమైన తెల్లజిల్లేడు వత్తులతో దీపారాధన చేసి, గణపతి ప్రార్థన చేసి, ఒక కొబ్బరికాయ కొట్టి, మూడు తమలపాకుల్లో రాజతాంబూలం పొడిని వేసి, నివేదనగా పెట్టాలి. తమలపాకులు లేని పక్షంలో పరిశుభ్రమైన చిన్న పళ్ళెంలో రాజతాంబూలం వేసి నివేదన పెట్టాలి. తర్వాత ఆ తాంబూలాన్ని మీరు ప్రసాదంగా స్వీకరించాలి. ఇందువల్ల గణపతి అనుగ్రహం లభిస్తుంది. మీ కోరికలు, మీ జీవితాశయం నెరవేరడానికి మహాగణపతి అనుగ్రహం కలుగుతుంది. ఈ వ్రతాన్ని స్త్రీలు, పురుషులు, ఊహ తెలిసిన పిల్లలు చేయవచ్చు. ఈ గణపతి తాంబూల పూజా వ్రతాన్ని 41 రోజులు కానీ, 21 రోజులు కానీ, 11 రోజులు కానీ చేయాలి. 41 రోజులు వ్రతం చేసిన వాళ్ళు 41 కొబ్బరికాయలు, 21 రోజులు వ్రతం చేసిన వాళ్ళు 21 కొబ్బరికాయలు, 11 రోజులు వ్రతం చేసిన వాళ్ళు 11 కొబ్బరికాయల చివరి రోజున కొట్టాలి. దీని వలన మంచి ఫలితాలు ఉంటాయి. ద్వాపరయుగంలో రాజసూయయాగం చేసిన తర్వాత ధర్మరాజు శ్రీ కృష్ణునికి ఇచ్చిన ప్రథమతాంబూలం ఇదే.

## గణపతి పూజా విధానం

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వ విఘ్నోపశాంతయే ॥

శ్లో॥ వందే నిరంతర సమస్త కళా కలాపం
సంపత్కరం భవహరం గిరిజాకుమారం ।
లమ్బోదరం గజముఖం ప్రణవస్వరూపం
లక్ష్మీగణేశ మఖిలాశ్రిత కల్పభుజం ॥

ఉ॥ తొండము నేకదంతమును తోరపు బొజ్జయు వామ హస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్
కొండొక గుజ్జు రూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి పార్వతీతనయ ఓయి గణాధిప నీకు మ్రొక్కెదన్ ॥

- బ్రహ్మశ్రీ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి

Mulugu.com
శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## మహోపాధ్యాయ భాష్యాలు



F ఆదిత్య హృదయం పఠించండి – ఆయురారోగ్యములతో తులతూగండి.
F గత జన్మలోని సుకృత దుష్కృతములే నేటి జన్మలోని గ్రహఫలితములు.
F అనంత దూరంలో ఉన్న శని ఆయుర్దాయ కారకుడై ఉన్నాడు.
F పూర్వజన్మలోని పుణ్య పాపములే మేటిజన్మలోని సుఖదుఃఖములు.
F 2 మరియు 12 స్థానములలో సంచరించు శనియే ఏలిననాటి శని. (జన్మరాశిలో కూడా)
F కన్యలారా కాత్యాయనీ – వ్రతం ఆచరించండి అన్ని వివాహ విఘ్నాల నుండి విముక్తులు కండి.
F బ్రాహ్మణ అన్న సమారాధన – అపమృత్యుభయ నివారణ.
F సర్వపాప హరణం గోవిందనామ స్మరణం.
F శివ శివ అనుకో గణనాథ నీకు చింతలే ఉండవు గణనాథ.
F నిత్యం త్రిపుండ్రధారణ చేయండి – త్రినేత్రునికి ప్రీతి పాత్రులు కండి.
F మేజోళ్ళతో గుళ్ళోకి ప్రవేశించడం పాదరక్షలతో స్వామిని దర్శించడమే.
F శివునికి నందికి మధ్యన నడువకు – చేసిన పుణ్యాలు పోగొట్టుకోకు.
F శివాలయంలో ఇచ్చిన నిర్మాల్యం – నంది మీద ఉంచాలన్నది శాస్త్రం
F నిలబడి తీర్థం స్వీకరించకు – కూర్చొని తీసుకుంటేనే మేలు.
F చూసి నమ్మిన వారికంటే విని నమ్మిన వాడే ధన్యుడు.
F దైవభక్తి కలిగి ఉండుట మనసు చేసిన పున్యం.
F దేవునికి వందనం చేయుట శిరస్సు చేసిన పుణ్యం.
F దీపం నీడని తొక్కకు దారిద్ర్యాన్ని మూటకట్టుకోకు.
F స్మశానం నుండి వచ్చే పొగ శోకనీయకు – అలక్ష్మికి పిలిచి పీటవేయకు.
F మంచం నీడన శయనించకండి – మంచిది కాదని తెలుసుకోండి.
F అతినిద్ర పోగొట్టుకో – దరిద్రాన్ని వెళ్ళగొట్టుకో.
F తామరపువ్వులు తొక్కకు – లక్ష్మీదేవి కోపానికి గురికాకు.
F మంత్రాలకే కాదు మామూలు ధరకు కూడా చింతకాయలు అంత తేలిగ్గా రాలవు.
F చింతపండు – సామాన్యులకు అందనిపండు.
F జ్యోతిర్ లింగాలను దర్శించుకోండి. మనశ్శాంతి జ్ఞానప్రాప్తి ఫలితంగా పొందండి.
F కాణిపాకం గణపతిని దీక్షతో సేవించండి, కానిపనులు సహితం పూర్తి అవుతాయి తెలుసుకోండి.
F కారాదు దూలం క్రింది భాగము బీరువాలకు గల్లా పెట్టెలకు నిలయం.
F చిమ్మేటప్పుడు ధూళి వంటిపై పడనీయకండి విరిగిన మంచం మీద, రాత్రిపూట చెట్ల క్రింద పరుండకండి.
F ప్రవాహానికి ఎదురుగా స్త్రీలు స్నానం చేయరాదు – దిగంబరంగా స్నానం కూడదు.
F హోమం చేయునప్పుడు, అభిషేకం చేయునప్పుడు నాలుగు దిక్కుల నలుగురు ఋత్వికులు కూర్చుండిన దిక్‌దోషం ఉండదు.
F హోమం దక్షిణ దిక్కులో దోషం లేకుండా జాగ్రత్త వహించాలి.
F దేవాలయంలో పాదనమస్కారాలు నిషిద్ధం.
F కూష్మాండబలి అధికారం (గుమ్మడి కాయలు పగలగొట్టడం) స్త్రీలకు లేదు.
F కార్తీక మాసంలో వన సమారాధన అనంతపుణ్యాలకు ఆవాహన.
F వన సమారాధానలో జూదం సర్వారిష్టాలకు ఆహ్వానం.
F కార్తీకమాస వన సమారాధన మహాదేవుని ఆరాధన.
F పరమేశ్వరుని అనుగ్రహానికి పాత్రులు కండి కార్తీక సమారాధన కాదనకండి.
F నవగ్రహ ప్రదక్షిణ అనంతరం పాదప్రక్షాళన చేయండి. ఆ తరువాతే పరమేశ్వరుణ్ణి దర్శించండి.
F భుక్తి చూపించడం కష్టం, భుక్తి చెడగొట్టడం తేలిక, భుక్తిని చూపించు ముక్తిని పొందు.
F మంచి కార్యం చేయటం కష్టం చెడు కార్యం చేయటం తేలిక.
F మంచి కార్యం చేయి, దైవానుగ్రహం నీదేనోయి.
F శుభకార్యాలను చేయటానికి అనువైన పరిస్థితులు మనం వెతుక్కోవాలి. భ్రష్ఠకార్యాలు చేయటానికి పరిస్థితులే మనల్ని వెతుక్కుంటు వస్తాయి.
F ఇతరులకు జరిగే వంద ఉపకారాలకు ఓర్చుకో నీకు ఒక ఉపకారం జరుగుతుంది తెలుసుకో.
F వంద ఉపకారాల వల్ల వర్ధిల్లే వ్యక్తిత్వం క్షణకాల కోపంతో అది మటుమాయం, మరిచిపోవడం ఒక వరం, కఠినాత్ములకే అది సాధ్యం.
F మాఘమాసంలో శ్రీ వెంకటేశ్వరుని దర్శనం మరుపురాని శుభాలకు నిదర్శనం.
F మాసశివరాత్రి రోజున పార్వతీ కళ్యాణం – హరించును సర్వ వివాహదోషాలు తక్షణం.
F భగవంతుడే ప్రత్యర్థి అయినప్పుడు ఇతరులను నిందించటం వృథా.
F ప్రారంభంలో గణపతి పూజ – ఆసాంతం నీకు రక్ష.
F ఐహిక సుఖాలు – బంధాలు అడవి జింకల వంటివి. వీటిని వేటాడితే, స్వార్థం – సంసారం – అను రెండు ఘోరారణ్యాల మధ్య చిక్కునబడుట తథ్యము.
F జీవుడు గతించిన పిమ్మట – అగ్ని దహించును "దిగులు" జీవం గలిగిన మనిషినే హింసించును.
F దురాశ గలవాడు – ధనికుడైనా – దరిద్రుడే.
F ఏకాదశి నాడు భుజింపకు – మరొకరిని తినమని ప్రోత్సహించకు.
F కరివేపాకే అని తీసిపారేయకండి అది దొరకడం బహుకష్టం అని గ్రహించండి.
F కోడల్ని ముందుగా కుడికాలే పెట్టమంటారు. కారణం స్త్రీ ఎడమ పాదబొనవ్రేలిలో యోగాగ్ని ఉంటుంది.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## గౌరీ పంచాంగము

### పగటి ముహూర్తములు ఒక్కొక్కటి $1\frac{1}{2}$ గం. ప్రమాణం

| | ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|
| 1. | ఉద్యో | అమృ | రోగం | విషం | ఉద్యో | రోగం | విషం |
| 2. | లాభం | విషం | ఉద్యో | అమృ | విషం | జ్వరం | అమృ |
| 3. | విషం | ఉద్యో | జ్వరం | శుభం | జ్వరం | అమృ | జ్వరం |
| 4. | అమృ | లాభం | లాభం | ఉద్యో | లాభం | కలహం | ఉద్యో |
| 5. | శుభం | జ్వరం | అమృ | రోగం | అమృ | లాభం | శుభం |
| 6. | ధనం | అమృ | ఉద్యో | శుభం | విషం | శుభం | లాభం |
| 7. | అమృ | లాభం | విషం | ధనం | కలహం | ధనం | ధనం |
| 8. | విషం | ధనం | లాభం | అమృ | జ్వరం | అమృ | లాభం |

### రాత్రి ముహూర్తములు ఒక్కొక్కటి $1\frac{1}{2}$ గం. ప్రమాణం

| | ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|
| 1. | శుభం | రోగం | జ్వరం | లాభం | శుభం | అమృ | విషం |
| 2. | అమృ | లాభం | ఉద్యో | రోగం | రోగం | జ్వరం | ఉద్యో |
| 3. | జ్వరం | ఉద్యో | కలహం | విషం | కలహం | కలహం | శుభం |
| 4. | రోగం | ధనం | లాభం | ఉద్యో | లాభం | లాభం | అమృ |
| 5. | కలహం | రోగం | రోగం | శుభం | ఉద్యో | శుభం | కలహం |
| 6. | లాభం | అమృ | లాభం | లాభం | జ్వరం | ధనం | రోగం |
| 7. | ఉద్యో | విషం | ఉద్యో | ధనం | లాభం | అమృ | అమృ |
| 8. | రోగం | జ్వరం | ధనం | లాభం | ఉద్యో | విషం | లాభం |

### రాహుకాలము

| | | | |
|---|---|---|---|
| ఆది | సా | 4.30 ల | 6.00 |
| సోమ | ఉ | 7.30 ల | 9.00 |
| మంగళ | మ | 3.00 ల | 4.30 |
| బుధ | మ | 12.00 ల | 1.30 |
| గురు | మ | 1.30 ల | 3.00 |
| శుక్ర | ఉ | 10.30 ల | 12.00 |
| శని | ఉ | 9.00 ల | 10.30 |

### గుళికా కాలము

| | | | |
|---|---|---|---|
| ఆది | మ | 3.00 ల | 4.30 |
| సోమ | మ | 1.30 ల | 3.00 |
| మంగళ | మ | 12.00 ల | 1.30 |
| బుధ | ఉ | 10.30 ల | 12.00 |
| గురు | ఉ | 9.00 ల | 10.30 |
| శుక్ర | ఉ | 7.30 ల | 9.00 |
| శని | ఉ | 6.00 ల | 7.30 |

### యమగండము

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ఆది | మ | 12.00 ల | 1.30 | గురు | ఉ | 6.00 ల | 7.30 |
| సోమ | ఉ | 10.30 ల | 12.00 | శుక్ర | మ | 3.00 ల | 4.30 |
| మంగళ | ఉ | 9.00 ల | 10.30 | శని | మ | 1.30 ల | 3.00 |
| బుధ | ఉ | 7.30 ల | 9.00 | | | | |

### జనన, మరణ సంబంధిత శౌచము (మైల) విషయాలు తెలుసుకోదగిన సంగతులు

1. మగ శిశువు జన్మించిన – 11 రోజులు.
2. ఆడ శిశువు జన్మించిన – 11 రోజులు పురిటిమైల.
3. గర్భస్రావము 4, 5, 6 నెలలో అయితే – తండ్రికి.
4. 7, 8, 9 నెలలో గర్భస్రావం జరిగిన సంబంధితులందరికి శౌచ (మైల) దోషము వర్తించును.
5. పురిటి మైలను పురిటి పుణ్యం అంటారు.
6. ప్రేగులు మెడలో వేసుకొని శిశువు జన్మిస్తే శౌనకీయనాళావేష్ట శాంతి చేయాలి.
7. వర్జ్యము, యమగండము, అతిగండము,రాహుకాలములో శిశువు జన్మించిన(దోష సంపుటీకరణ)తో ప్రసూతి శాంతిచేయాలి.నామకరణంచేస్తే తప్పనిసరిగా చేయడం మంచిది.
8. మరణము సంభవించినపుడు మనం వెళ్ళి పరామర్శ చేసి, ఇంటికి వచ్చి (మరణము సంభవించినవారి ఇంటికి వెళ్ళినప్పుడు) స్నానం చేయాలి.
9. మృతదేహాన్ని చూసినా స్నానం చేయాలి. తాకితే తలస్నానం చేయాలి.
10. శవం వద్ద పూలు తొక్కినా, మీద పడినా తలస్నానం చేయాలి. స్త్రీలయితే గుగ్గిలం పొగతో కేశములను సంప్రోక్షణం చేయాలి.

**ఆపదలో, కష్టంలో ఉన్నవారిని ఆదుకోవాలి, పరామర్శించాలి.**
**ఆ సమయంలో తప్పుకొన్న వారికి ఏ స్నానం చేసినా మానసిక మైల పోదు.**

### నక్షత్ర జనన ఫలితాలు

| నక్షత్రం | 1వ పాదము | 2వ పాదము | 3వ పాదము | 4వ పాదము |
|---|---|---|---|---|
| అశ్విని | తండ్రికి దోషము | దోషములేదు | దోషములేదు | దోషము లేదు |
| భరణి | దోషము లేదు | దోషములేదు | పురుషజననమైన తండ్రికి, శిశువునకు, స్త్రీ జననమైన తల్లికి, శిశువునకు దోషం | దోషము లేదు |


Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

| నక్షత్రం | 1వ పాదము | 2వ పాదము | 3వ పాదము | 4వ పాదము |
|---|---|---|---|---|
| కృత్తిక | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| రోహిణి | మేనమామకు దోషము | తండ్రికి దోషము | తల్లికి దోషము | దోషము లేదు |
| మృగశిర | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| ఆరుద్ర | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| పునర్వసు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| పుష్యమి | మేనమామకు దోషము | తల్లిదండ్రులకు దోషము | దోషము లేదు | దోషము లేదు |
| ఆశ్లేష | దోషము లేదు | తండ్రికి దోషము | తల్లికి దోషము | తండ్రికి,శిశువునకు దోషము |
| మఖ | శిశువునకు, తండ్రికి దోషము | దోషము లేదు | మగ శిశువుజన్మించిన | దోషము లేదు తండ్రికి దోషము |
| పూర్వఫల్గుణీ | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| ఉత్తరఫల్గుణీ | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| హస్త | దోషము లేదు | దోషము లేదు | పుత్రుడు జన్మించిన తండ్రికి, పుత్రిక జన్మించిన తల్లికి దోషము | దోషము లేదు |
| చిత్త | తండ్రికి దోషము | తల్లికి దోషము | సోదరులకు దోషము | దోషము లేదు |
| స్వాతి | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| విశాఖ | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| అనూరాధ | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| జ్యేష్ఠ | ప్రబల దోషము | ప్రబల దోషము | ప్రబల దోషము | ప్రబల దోషము |
| మూల | పుత్ర జననమైన తండ్రికి దోషము, పుత్రిక జన్మించిన పశువులకు హాని | పుత్ర జననమైన తల్లికి దోషము, పుత్రిక జన్మించిన సామాన్య దోషము | పుత్రుడు జననమైన ధన నష్టము, పుత్రిక జన్మించినపితృపక్షమునకు హాని కలుగును | పుత్ర జననమైన సామాన్య దోషము, పుత్రిక జన్మించిన మాతృపక్షమునకు హాని |
| పూర్వాషాఢ | స్వల్ప దోషము | స్వల్పదోషము | దోషము లేదు | స్వల్పదోషము |
| ఉత్తరాషాఢ | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| శ్రవణం | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| ధనిష్ఠ | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| శతభిషం | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| పూర్వాభాద్ర | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| ఉత్తరాభాద్ర | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| రేవతి | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | తండ్రికి దోషం |

## కప్పు సాంబ్రాణి

గృహంలో గానీ, వ్యాపార ప్రదేశంలో గానీ గుగ్గిలం పొగ వేయడం ఒక మంచి సాంప్రదాయం. ప్రస్తుతం అంతా గ్యాస్ సిలెండర్ యుగం, ధూపంతో పొగ వేయాలంటే బొగ్గులు కావాలి. వాటిని నిప్పులతో రాజేసి దాని మీద గుగ్గిలం వేయాలి. ప్రస్తుత కాలమాన పరిస్థితులను బట్టి ఆచరణలో ఇది కష్టసాధ్యంగా మారింది. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మీ సౌకర్యార్థం స్వాతి హెర్బల్స్ వారు 'కప్పు సాంబ్రాణి'ని తయారు చేశారు. ఆవుపేడతో, అత్యుత్తమమైన పూజా ద్రవ్యాలతో ఎంతో పవిత్రంగా ఈ గుగ్గిలం తయారు చేయబడినది. కప్పులోనే ఈ గుగ్గిలం ఉ ంటుంది. దీన్ని అగ్గిపుల్లతో వెలిగిస్తే చాలు సుగంధ పరిమళాలు వెదజల్లుతుంది. ఇది ఎంతో సౌకర్యవంతమైనది, ఉపయుక్తమైనది, పవిత్రమైనది. కప్పు సాంబ్రాణీతో గానీ, అష్టమూలికా గుగ్గిలంతోగానీ ధూపం వేయడం చాలా మంచిది.

## సమస్త వాస్తు దోష పరిహార తంత్రము



దోషము పారద్రోలి – సౌఖ్యములు పొందుటకు గణపతి స్థాపన గొప్ప ప్రక్రియ – వాస్తు దోషము ఉన్న దిక్కు నందు, గణపతిని స్థాపించినా ఆ దిక్పాలుడు అనుకూలుడై వాస్తు దోషమును ఇవ్వడు. ఖరీదయిన భవంతులను పగులగొట్టి నష్టపోక – గణపతి స్థాపన చేసి సౌఖ్యము పొందగలరు. అంగుష్ట ప్రమాణం కలిగిన గణపతి ప్రతిమను, వేప లేక మారేడు, గంధము, జిల్లేడు వేరులతో ఏదేని ఒక దానిని ఉపయోగించి పుష్కర దినమున ముందుగా గణపతి ప్రతిమను చెక్కించి దోషమున్నదని నిర్ణయించిన దిక్కునందుంచవలెను. ముందుగా షోడశోపచార పూజ చేయవలెను. ప్రతిదినము పటికబెల్లం – అటుకుల నివేదన పెట్టవలెను. దీనికి సమయం కేవలం ఐదు నిమిషములు మాత్రమే. అనారోగ్య నివారణకు – విద్యాభివృద్ధికి– గంధపుచెక్కతో చేసిన ప్రతిమ, ఋణబాధ నివారణ, ధనాకర్షణ, అభివృద్ధి, శత్రువులపై విజయం సమస్త అరిష్టాలు తక్షణం పోవడానికి తెల్ల జిల్లేడు వేరులో గణపతి ప్రతిమ చెక్కించి స్థాపించవలెను. ఇందువల్ల నిస్సంశయముగా వాస్తుదోష పరిహారమై యజమాని సౌఖ్యము నొందగలడు.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## నామ నక్షత్రం, రాశి, గణం, జంతువులు, నాడి తెలుసుకొను చక్రము

| పేరు-మొదటిఅక్షరం | నక్షత్రం-రాశులు | గణ | జంతువు | నాడి |
|---|---|---|---|---|
| చూ చే చో లా | అశ్విని 4పా మేషం | దేవ | గుర్రం | ఆది |
| లీ లూ లే లో | భరణి 4పా మేషం | మనుష్య | ఏనుగు | మధ్య |
| ఆ ఈ ఊ ఏ | కృత్తిక 1పా మేషం<br>2-3-4 పా వృషభం | రాక్షస | మేక | అంత్య |
| ఓ వా వీ వూ | రోహిణి 4పా వృషభం | మనుష్య | పాము | అంత్య |
| వే వో కా కీ | మృగశిర 1-2 పా వృషభం<br>3-4 పా మిథునం | దేవ | పాము | మధ్య |
| కూ ఖం జ్ఞ ఛ్ఛ | ఆరుద్ర 4పా మిథునం | మనుష్య | కుక్క | ఆది |
| కే కో హా హి | పునర్వసు 3పా మిథునం<br>4వ పా కర్కాటకం | దేవ | పిల్లి | ఆది |
| హూ హే హో డా | పుష్యమి 4పా కర్కాటకం | దేవ | మేక | మధ్య |
| డీ డూ డే డో | ఆశ్లేష 4పా కర్కాటకం | రాక్షస | పిల్లి | అంత్య |
| మా మీ మూ మే | మఘ 4పా సింహం | రాక్షస | ఎలుక | అంత్య |
| మో టా టీ టూ | పుబ్బ 4పా సింహం | మనుష్య | ఎలుక | మధ్య |
| టే టో పా పి | ఉత్తర 1పా సింహం<br>2-3-4పా కన్య | మనుష్య | గోవు | ఆది |
| పూ ష ణ త | హస్త 4పా కన్య | దేవ | దున్న | ఆది |
| పే పో రా రి | చిత్త 1-2పా కన్య<br>3-4పా తుల | రాక్షస | పులి | మధ్య |
| రూ రె రో తా | స్వాతి 4పా తుల | దేవ | దున్న | అంత్య |
| తీ తూ తే తో | విశాఖ 3పా తుల<br>4పా వృశ్చికం | రాక్షస | పులి | అంత్య |
| నా నీ నూ నె | అనూరాధ 4పా వృశ్చికం | దేవ | లేడి | మధ్య |
| నో యా యీ యు | జ్యేష్ఠ 4పా వృశ్చికం | రాక్షస | లేడి | ఆది |
| యే యో భా భీ | మూల 4పా ధనుస్సు | రాక్షస | కుక్క | ఆది |
| భూ ధ ప ఢా | పూర్వాషాఢ 4పా ధనుస్సు | మనుష్య | కోతి | మధ్య |
| భే భో జా జి | ఉత్తరాషాఢ 1 పా ధనుస్సు<br>2-3-4 పా మకరం | మనుష్య | ముంగిస | అంత్య |
| జూ జె జో జ | అభిజిత్ మకరం | - | - | - |
| ఖ ఖు ఖి ఖో | శ్రవణం 4పా మకరం | దేవ | కోతి | అంత్య |
| గా గీ గూ గే | ధనిష్ఠ 1-2 పా మకర<br>3-4 పా కుంభం | రాక్షస | గుర్రం | ఆది |
| గో సా సీ సూ | శతభిషం 4పా కుంభం | రాక్షస | గుర్రం | ఆది |
| సే సో దా ది | పూ॥భాద్ర 1-2-3 పా<br>కుంభం 4వ పా మీనం | మనుష్య | సింహ | ఆది |
| దూ ఞ ఝ థా | ఉ॥భాద్ర-4పా మీనం | మనుష్య | సింహ | ఆది |
| దే దో చా చి | రేవతి 4పా మీనం | దేవ | ఏనుగు | అంత్య |

## శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం కర్తరీ నిర్ణయం

రవి భరణీ నక్షత్రము 3వ పాదము నందు ప్రవేశించు కాలమే డొల్లుకర్తరీ ప్రారంభము. దీనిని చిన్న కర్తరీ అని కూడా అందురు. రవి కృత్తికా నక్షత్రము నందు ప్రవేశించు కాలమే నిజకర్తరీ ప్రారంభము. రవి రోహిణీ నక్షత్రము 2వ పాదము నందు ప్రవేశించు కాలమే కర్తరీ త్యాగము. ఈ కర్తరీ దినములలో వాస్తు సంబంధమైన నూతన గృహారంభ, గృహాప్రవేశాదులు చేయరాదు. అందుకే కొందరు పెద్దలు దీనిని వాస్తు కర్తరీ అని కూడా అంటారు.

### కర్తరిలో చేయదగిన కార్యములు

సూర్యుడు భరణి, కృత్తిక నక్షత్రము నందుండు కాలమున వివాహము, యజ్ఞము, మండపాదులు కట్టుట మున్నగునవి చేయవచ్చును.

### కర్తరిలో చేయదగని కార్యములు

కర్తరీలో చెట్లు నరుకుట, నారతీయుట, విత్తనములు వేయుట, భూమిని తవ్వుట, కొత్త గ్రామములు కట్టుట, క్షౌరము చేసుకొనుట, తోటలు వేయుట, చెరువులు, బావులు తవ్వుట, కొత్తబండినెక్కుట ఇట్టి కార్యములు చేయరాదు.

04.05.2022 న శ్రీ శుభకృత్‌నామ సంవత్సం వైశాఖ శు॥ తదియ, బుధవారం రోజున “డొల్లుకర్తరీ” ప్రారంభము అవుతుంది.

11.05.2022 న శ్రీ శుభకృత్‌నామ సంవత్సర వైశాఖ శు॥ దశమి బుధవారం రోజున నిజకర్తరీ ప్రారంభమవుతుంది. శనివారం 28-05-2022 రోజున నిజకర్తరీ త్యాగము.

### మౌఢ్యమి నిర్ణయం

ఏ గ్రహమైనా నిర్దిష్టమైన కోణంలో సూర్యునకు సమీపముగా వస్తే శక్తిహీనమవుతుంది. ఇది అన్ని గ్రహాలకు ఉంటుంది.కానీ జ్యోతిష్య శాస్త్రము మాత్రము శుభగ్రహాలైన గురువు, శుక్రునకు శక్తిహీనత మాత్రమే దోషముగా పరిగణిస్తుంది. చంద్రుని శక్తిహీనతే ప్రతి మాసంలోనూ

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

వచ్చే అమావాస్య, గురుగ్రహ శక్తిహీనతను గురుమౌఢ్యమి గానూ, శుక్రగ్రహ శక్తిహీనతను శుక్ర మౌఢ్యమిగానూ పరిగణిస్తారు. దీనినే వ్యవహారిక భాషలో మూఢమి అంటారు. మౌఢ్యమి శుభ కార్యాలకు పనికిరాదు.

ఈ సంవత్సరం గురుమౌఢ్యమి లేదు. శుక్రమౌఢ్యమి (1) 17.09.2022 నుండి 02.12.2022 వరకు శుక్రమౌఢ్యమిగా నిర్ణయించబడినది.

## మకర సంక్రమణం

14.01.2023 రాత్రి 9.06 ని॥లకు సూర్యుడు మకరరాశి ప్రవేశం.
15వ తేదీన ఉదయం నుండి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది. మకర సంక్రాంతి పండుగ 15.01.2023.

## ప్రణీతానది పుష్కరాలు

శ్రీ శుభకృత్‌నామ సంవత్సర 14-04-2022 ప్రణీత నది పుష్కరాలు ప్రారంభం.

## సూర్యగ్రహణం

శ్రీ శుభకృత్‌నామ సంవత్సర ఆశ్వీయుజ అమావాస్య మంగళవారం స్వాతి నక్షత్రంలో పాక్షిక సూర్యగ్రహణం 25.10.2022 రోజున, గ్రహణ స్పర్శకాలం సా॥ 5.05ని॥లు. గ్రహణ మధ్యకాలం సా॥ 5.49 ని॥లు. గ్రహణ మోక్షకాలం సా॥ 6.32 ని॥లు.

## చంద్రగ్రహణం

శ్రీ శుభకృత్‌నామ సంవత్సర ఆశ్వీయుజ కార్తీక శుద్ధపౌర్ణమి మంగళవారం 08.11.2022 భరణీ నక్షత్రంలో రాహుగ్రస్థ సంపూర్ణ చంద్రగ్రహణం. గ్రహణ స్పర్శకాలం మ॥ 2.49 ని॥లు. గ్రహణ మధ్యకాలం సా॥ 4.39 ని॥లు, మోక్షకాలం సా॥ 6.26 ని॥లు.

ఈ సంవత్సరం రెండు గ్రహణాలు మంగళవారం రోజున సంప్రాప్తిస్తున్నాయి కనుక యుద్ధ వాతావరణం, జననష్టం, ప్రకృతి బీభత్సాలు, అగ్నిపర్వతాల విస్ఫోటనం, అగ్నిప్రమాదాలు ఇలాంటివి ఎక్కువగా సూచిస్తున్నాయి. జ్యోతిష్యశాస్త్ర నిబంధనలను అనుసరించి సంపూర్ణమైనటువంటి ఫలితాలు చెప్పే అవకాశం లేదు.

### జ్ఞాన చూర్ణము

జ్ఞానము పెంపొందించుకోవడానికి అందరూ ఉపయోగించదగ్గది. ఇది ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుంది. ఇందులో సరస్వతీ ఆకు చూర్ణము సరస్వతీ హోమం చేసిన భస్మము, మారేడు పొడి కలిగి ఉంటుంది. తినడానికి అనువుగా ఉండడానికి ఇందులో పటికబెల్లం కలపడమైనది. ఈ జ్ఞాన చూర్ణము చక్కని జ్ఞాపకశక్తిని ఇస్తుంది. చదువుతున్న చదువు గుర్తుండడానికి ఇది తిరుగులేని చిట్కా.

## వధూవరుల నక్షత్ర పొంతన

| | |
|---|---|
| అశ్విని, మఖ, మూల నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు | భరణి, పుబ్బ, పూర్వాషాఢ, రోహిణి, హస్త, శ్రవణం, ఆరుద్ర, స్వాతి, శతభిషం, పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర, ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి. |
| భరణి, పుబ్బ, పూర్వాషాఢ నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు | కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, మృగశిర, చిత్త, ధనిష్ఠ, పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర, ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి, మఖ, మూల, అశ్విని. |
| కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు | రోహిణి, హస్త, శ్రవణం, ఆరుద్ర, స్వాతి, శతభిషం, పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర, మఖ, మూల, అశ్విని, పుబ్బ, పూర్వాషాఢ, భరణి. |
| రోహిణి, హస్త, శ్రవణం నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు | మృగశిర, చిత్త, ధనిష్ఠ, పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర, ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి, పుబ్బ, పూర్వాషాఢ, భరణి, ఉత్తర, ఉత్తరాషాఢ, కృత్తిక. |
| మృగశిర, చిత్త, ధనిష్ఠ నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు | ఆరుద్ర, స్వాతి, శతభిషం, పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర, మఖ, మూల, అశ్విని, కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, హస్త, శ్రవణం, రోహిణి. |
| ఆరుద్ర, స్వాతి, శతభిషం నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు | పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర, ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి, పుబ్బ, పూర్వాషాఢ, భరణి, హస్త, శ్రవణం, రోహిణి, చిత్త, ధనిష్ఠ, మృగశిర. |
| పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు | పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర, మఖ, మూల, అశ్విని, కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, చిత్త, మృగశిర, ధనిష్ఠ, స్వాతి, శతభిషం, ఆరుద్ర. |
| పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు | ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి, పుబ్బ, పూర్వాషాఢ, భరణి, హస్త, శ్రవణం, రోహిణి, స్వాతి, శతభిషం, ఆరుద్ర, విశాఖ, పూర్వాభాద్ర, పునర్వసు. |
| ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి నక్షత్రాలకు పనికివచ్చు నక్షత్రాలు | మఖ, మూల, అశ్విని, కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, చిత్త, ధనిష్ఠ, మృగశిర, విశాఖ, పూర్వాభాద్ర, పునర్వసు, అనూరాధ, పుష్యమి, ఉత్తరాభాద్ర. |

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## తారాబలము చూచుకొనే క్రమము

జన్మనక్షత్రము లగాయతు నిత్యనక్షత్రము వరకు లెక్కపెట్టి 9చే భాగించగా మిగిలిన శేషం. 1-జన్మతార, 2-సంపత్తార, 3-విపత్తార, 4-క్షేమతార, 5-ప్రత్యక్తార, 6-సాధనతార, 7-నైధనతార, 8-మిత్రతార, 9-పరమమిత్రతార అగుచున్నవి. ఈ తారలలో 2-4-6-8-9 తారలు మంచివి. 1-3-5-7 తారలు మంచివి కావు. కృష్ణపక్షంలో, స్త్రీలకు తారాబలము ముఖ్యము. 7వ తార మిక్కిలి దుష్టము.

**దినాధిపతులను - అంకెలలోని తారాబలమును తెలిసికొను చక్రము - దిన నక్షత్రము మారగానే దినాధిపతి మారును.**

| పంచాంగములోని నక్షత్రము జన్మ లేక నామ నక్షత్రము | | | అశ్విని మఘ మూల | భరణి పూర్వఫల్గుణి పూ.షాఢ | కృత్తిక ఉత్తర ఉ.షాఢ | రోహిణి హస్త శ్రవణ | మృగశిర చిత్ర ధనిష్ఠ | ఆర్ద్ర స్వాతి శతతార | పునర్వసు విశాఖ పూ.భాద్ర | పుష్యమి అనూరాధ ఉ.భాద్ర | ఆశ్రేష జ్యేష్ఠ రేవతి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అశ్వి | మఘ | మూల | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 |
| భర | పుబ్బ | పూ.షా | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 |
| కృత్తి | ఉత్తర | ఉ.షా | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 |
| రోహి | హస్త | శ్రవణ | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 |
| మృగ | చిత్ర | ధని | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 |
| ఆర్ద్ర | స్వాతి | శత | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 |
| పున | విశాఖ | పూ.భా | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 |
| పుష్య | అనూ | ఉ.భా | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 |
| ఆశ్రే | జ్యేష్ఠ | రేవ | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 |

**తారాబలము :** 1) జన్మతార, 2) సంపత్తార, 3) విపత్తార, 4) క్షేమతార, 5) ప్రత్యక్తార, 6) సాధనతార, 7) నైధనతార, 8) మిత్రతార, 9) పరమమిత్రతార. ఈ తొమ్మిదింటిలో 1-3-5-7 మంచివికావు. 2-4-6-8-9 తారలు మంచివి.

**చంద్రబలము చూచుకొనే విధము :** తన జన్మరాశి లగాయతు చంద్రుడున్న రాశి వరకు గణన చేయ 1-3-6-7-10-11 రాశులయందు చంద్రుడుండగా శుభము చేయును. మిగతా రాశులయందు మంచిది కాదు. విశేషమేమనగా శుక్ల పక్షమున 2-5-9 రాశులయందు, కృష్ణపక్షమున 4-8-12 రాశులయందు చంద్రుడుండగా తల్లి కుమారుని రక్షించునట్లు, చంద్రుడు మనలను రక్షించును. శుక్లపక్షములో పురుషలకు చంద్రబలము ముఖ్యము.


## త్రిశూల్

మీకు, మీ కుటుంబసభ్యులకు దగ్గరివరకు వచ్చిన సంబంధాలు, అవకాశాలు దూరంగా పోతున్నాయా ? నరఘోష, బంధుఘోష అధికంగా ఉందా ? ఉద్యోగంలో శాంతి లేదా ? పిల్లలు అలవాట్లు బాగాలేవా ? అనారోగ్యం ప్రతినెలా ఇంట్లో ఎవరో ఒకరికి, డబ్బునష్టం వంటి సమస్యలకు త్రిశూల్‌ని ఉపయోగించడం వలన ఆ సమస్యల నుండి బయటపడతారు. ఇది విజయప్రాప్తికి కారణమవుతుంది.

## సిద్ధ గంధము

ఇది శుభప్రదమైన గంధము, పూజా కార్యక్రమాలలో ఉపయోగించదగినది. ధరించడానికి ఉత్తమమైనది. శ్రీగంధముతో పాటు మూడురకాల గంధములు ఇందులో కలుస్తాయి. ఇది సర్వదేవతా ప్రీతికరమైనది. సెంటు, రంగు వేసి తయారుచేసింది కాదు. ఎంతో విశిష్టమైనది. సిద్ధ గంధముతో శ్రీవేంకటేశ్వర స్వామి వారిని అర్చించడం విశేష ఫలదాయకం.

## యజ్ఞ-భస్మం


యజ్ఞయాగాది క్రతువులు చేయడం వల్ల విశేషమైన మేలు జరుగుతుందని పురాణాలు, వేదాలు చెబుతున్నాయి. సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్మ యాగాది క్రతువులు శుభ ఫలితాల గురించి భగవత్ గీతలో చెప్పియున్నాడు. ఖర్చుతో కూడుకున్న హోమ క్రతువులు అందరూ చేయలేరు. జాతకంలో గ్రహగతులు బాగా లేకపోతే హోమం చేసి ఆ దోషాలను నివారించవచ్చును. మహాపుణ్య క్షేత్రంలో 16 హోమక్రతువులు చేసిన హోమ భస్మాన్ని మీకు అందిస్తున్నాము. దీనిని ధరించడం వల్ల యజ్ఞం చేసిన ఫలితం లభిస్తుంది. దీనిని ధరించి శుభఫలితాలు పొందండి. స్త్రీలు, పురుషులు, పిల్లలు అందరూ దీనిని ధరించవచ్చు.

## దైవికమ్

దుష్టశక్తులపాలిట తిరుగులేని ధూపం మీ పిల్లలకు సర్వదా రక్షాకవచం : గాలి, ధూళి, చిన్న బిడ్డ చేష్టలు, ఒళ్ళునొప్పులు, నరదృష్టి పిల్లలు నిద్రలో ఉలిక్కిపడి లేచుట, ఎదుగుదల లేకపోవుట మొదలగు లక్షణాలు మంచివి కావు. ఈ రకమైన లక్షణాలు దుష్టశక్తుల వల్ల, నరఘోష వల్ల, కంటి చూపువల్ల వస్తాయి. మంచి దృష్టిలేని వాళ్ళవల్ల, శత్రు దుష్టి వల్ల రకరకాల ఇబ్బందులు వస్తాయి. వీటన్నింటి నుండే మీ పిల్లల రక్షణకు "దైవికమ్" వాడండి. దీని ధూపం (ఊదు) వల్ల మీ పిల్లలకు అన్నిరకాల దుష్టశక్తుల నుండి రక్షణ కలుగుతుంది.

## స్వాతి హెర్బల్స్ రుద్రజడ

జుట్టుకు ఇది సంజీవని. జుట్టు రాలదు. బట్టతల రాకుండా నివారిస్తుంది. ఇది ప్రకృతి సిద్ధమైన వనమూలికలతో తయారు చేయబడినది. కెమికల్స్‌కు మీ జుట్టును బలిచేయకండి.



# కుజదోషం - స్థానాలు

ధనే వ్యయేచపాతళే । జామిత్రే చాష్టమే కుజే ।
కన్యాహరతి భర్తారం । భర్తాహరతి కన్యకాం ।

ఇది ప్రామాణికంగా ప్రచారంలో ఉంది. కుజుడు లగ్నమందుగాని ద్వితీయ, తృతీయ, పంచమ, సప్తమ, అష్టమ, నవమ, దశమ, ఏకాదశములో నున్ననూ కుజదోషము కలుగునని కొన్ని గ్రంథములు ప్రామాణికం. కుజుడు ఎక్కడో ఒకచోట ఉండాలి గదా, నవగ్రహమండలం నుండి అంగారకుని తప్పించడం ఎవరి వల్లా కాని పని. కుజుడు ఎక్కడ ఉన్నా దోషమేనని ప్రామాణికములుగానున్నవి. ఇక ఆరింట కుజునికి దోషం చెప్పలేదు. కాని, దృక్ దోషం చెప్పారు. ఇక కుజదోషం పోయేదెట్లా వివాహాలు జరిగేదెట్లా ? నష్టం కలిగించే ఇలాంటి శాస్త్రప్రవచనాలు ప్రజలకు అవసరమా ? కుజదోషము అను ఐదు అక్షరముల మాట క్షణంలో వైవాహిక జీవితాన్ని ఆదిలోనే అంతం చేస్తుంది. లక్షలాది మంది కన్నెపిల్లల కళ్యాణ యోగాన్ని చెడగొడుతుంది. కలకంఠ కన్నీరొలికిన సిరి ఇంట ఉండదంటారు. అవివాహితులైన కన్నెపిల్లల ఉసురు దావాగ్ని వలె ఈ శాస్త్రమును ఆవహించనున్నది. ఇది కఠోరమైన నిజము. ఆరోగ్యకరమైన వాతావరణంలో ఈ శాస్త్రాన్ని నడిపించవలసిన బాధ్యత ఎందరిపైనో ఉన్నది.

పూర్వము బాల్య వివాహాలు జరిగే కాలంలో ప్రధానంగా కుజ దోషాన్ని చూసేవారు. వధువు చిన్నదిగాను, వరుడు వయస్సు పైబడిన వాడైన సందర్భములో వివాహ విషయాలలో ఈ సాంప్రదాయము ప్రధామైన అంశముగా ఉండేది. వధూవరుల జాతకాలలో కుజదోషం ఉన్న యెడల సరిపోవునని వారిలో ఒక్కరికే కుజ దోషం ఉన్న యెడల ఆ సంబంధం పనికిరాదని వర్జించేవారు. బాలారిష్ట దోషాలకు సంబంధించి ఈ కుజదోషాన్ని ప్రధాన ప్రస్తావనా అంశముగా పరిశీలించాలి. ఈ కుజదోషం అంతవరకే పరిమితము. కొన్ని లగ్నలకు అసలు కుజదోషం లేదు. 13 సం॥రాలలోపు వయస్సు గలిగిన వధూవరులకు వివాహం చేయు సమయంలో మాత్రమే ఈ కుజదోషాన్ని వైవాహిక సంబంధమైన విషయాల్లో ఈ గ్రహదోషాన్ని పరిశీలించాలి. 13 సం॥లు వయస్సు దాటిన తర్వాత చేసే వివాహాలకు ఈ కుజదోషానికి సంబంధం లేదు. ఆడపిల్లలకు 7 సం॥రాలు లేదా 8 సం॥రాల వయస్సులో పెళ్ళి చేసే ముందు ఈ దోషాన్ని చూస్తారు. వరుడు కూడా దాదాపు అంతే వయస్సు కలిగినవాడై భార్యాభర్తల జాతకంలో కుజమహర్దశ వస్తే అప్పుడు ఈ కుజదోష ప్రభావం ఉంటుంది. కుజదోషాన్ని శల్య పరీక్ష చేసి చిన్న వధువును వృద్ధవరునికి ఇచ్చి పెండ్లి చేసిన సందర్భములో ఆ పెళ్ళిళ్ళు, కాపురాలు ఎంత వరకు సక్రమంగా సాగాయి. అమ్మాయి కాపురానికి రాకుండానే వరుడు కాటికి వెళ్ళిన సందర్భాలు అనేకం. ప్రకృతి విరుద్ధమైన పనులు చేసి ఆ లోపమును కుజదోషంగా వర్ణించి చేతులు దులుపుకోవడం సమంజసము కాదు. వృద్ధ వరుడి జాతకంలో కుజదోషం సంగతి ప్రక్కనుంచి, అసలు ఆయుర్ధాయము వున్నదా లేదా అని పరిశీలించాలి గదా. జాతక చక్రంలో ముందు పరిశీలించవలసిన అంశం ఇదేనని మహర్షులు ముక్తకంఠంతో చెప్పినారు.

జాతకమందు ఆయుర్ధాయమున్నదా ఇతర యోగా యోగముల విచారణ. ఆసలు ఆయుర్ధాయములేని వరుడి జాతకంలో ఆ విషయాన్ని పరిశీలించక కుజ దోషాన్ని మాత్రం పరిశీలించి పెళ్ళికి సిద్ధం చేయడం పొరపాటు – శాస్త్రాన్ని ఎవ్వరు తప్పుబట్టనవసరం లేదు. దేశ కాలమాన పరిస్థితులను, రాజశాసనాల్ని చట్టనిబద్ధతను అనుసరించి, పద్ధతలు సవరించాలి. రాజాజ్ఞకు, ప్రభుత్వ ఆదేశాలకు బద్ధులై ఉండాలని శాస్త్రాలలో చెప్పడం జరిగింది. జాతకమందు తురంగ యోగం ఉన్నదని "గుర్రం మీద రోడ్డుపైన స్వారీ చేస్తుంటే జనం నవ్వుతారు. అది యోగం ఎట్లా అవుతుంది కాదు. ఆ విధమైన తురంగ యోగం గలిగిన జాతకానికి స్కూటర్లు, మోటారు సైకిళ్ళు వస్తాయని చెప్పాలి. గుర్రాలేసుకొని తిరగమని చెప్పకూడదు. బాల్య వివాహాలలో ప్రధాన అంశము అయిన ఈ కుజదోషం సంగతి శాస్త్రబద్ధంగా విశ్లేషించే ముందు ఒక విషయాన్ని పరిశీలిద్దాం. ఈ రోజుల్లో 13 ఏళ్ళ అమ్మాయికి 16 ఏళ్ళ వానితో పెళ్ళి జరిపించడానికి కుజ దోషం సరిపోయినా చట్టం ఒప్పుకోదు. దేశ కాలమాన పరిస్థితులు న్యాయనిబద్ధత ఇందుకు అంగీకరించదు. బాల్య వివాహాలు చేసిన వారిని, అందుకు ప్రోత్సహించిన వారిని కుజుడు సరిపోయాడని చెప్పిన సిద్ధాంతితో సహా చట్టం జైల్లో పెడుతుంది. చట్టాన్ని పాటించడం, గౌరవించడం తప్పనిసరి. ఇది దేశ నిబద్ధతను అనుసరించి బాల్యవివాహాలు చేయరాదు. గనుక ఆ వివాహాలకు సంబంధించినంతవరకు కుజదోషం ప్రస్తావన అవసరము. ఇక శాస్త్ర నిబద్ధతను అనుసరించి కుజదోషం కృత యుగంలో 16 ఏళ్ళు, త్రేతాయుగంలో 15 ఏళ్ళు, ద్వాపర యుగంలో 14 ఏళ్ళు, కలి యుగంలో 13 ఏళ్ళ వరకే పరిమితము. శిశువులకు హానీ చేసే సమస్త మాతృకలకు అధి దేవత అయిన కుజుడు ఆయా నిర్ధేశిత సంవత్సరముల వరకే తన దోష సంబంధమైన ఫలితాలకు కారకుడు (అంగారకుడు) ఈ రోజుల్లో కొంతమంది సిద్ధాంతులు ప్రతి దోషాన్ని కుజుడికి ఆపాదించి పెళ్ళి కాని ఆడపిల్లల జీవితాలతో ఇష్టంవచ్చినట్లు చెలగాటం ఆడుతున్నారు. ఎన్నోసార్లు కుదిరిన మంచి సంబంధాలు కుజదోషాన్ని ఆపాదించి సిద్ధాంతులు చెడగొట్టిన సందర్భాలు అనేకం. ఈ కుజదోషం పాపమా అని ఆడపిల్లల తల్లిదండ్రులు, కొన్ని సందర్భాలలో మగపిల్లల తల్లిదండ్రులు విలపించి బాధపడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇది కుజ దోషం వల్ల వచ్చిన కష్టమా, జ్యోతిష్య సిద్ధాంతం వల్ల కలిగిన కష్టమా అని పరిపరి విధాలుగా లబోదిబోమని మొత్తుకుంటున్న పెళ్ళి కాని ఆడపిల్లలను వారి తల్లిదండ్రులను చూస్తున్నాము. అలాగని విధి బలీయమైన నిజం నిష్ఠూరమైనది. ధర్మం కఠినమైనది. ఎవరి తృప్తి కొరకో అబద్ధం చెప్పవలసిన అగత్యం శాస్త్రజ్ఞుడికి లేదు.

వాస్తవాన్ని చెబితే ఫరవాలేదు వచ్చిన చిక్కల్లా వాస్తవాన్ని వేరుపరిచి ప్రతిదానికీ కుజదోషాన్ని ఆపాదించి గజగజలాడించడం సభ్యత కాదు. ఇది శాస్త్ర సమ్మతము కాదు, కొన్ని లగ్నాలకు అసలు కుజదోషం లేదు. ఈ విషయాన్ని విస్మరించి అన్నీ లగ్నాలకు కుజదోషం ఉందని చెప్పడం అశాస్త్రీయం– జాతకాలు చెప్పేటప్పుడు శాస్త్ర సంబంధమైన నిబద్ధత. ప్రమాణికను అనుసరించాలి. తన పరిజ్ఞానాన్ని జోడించి ఫలితం తేల్చి చెప్పాలి. 80 ఏళ్ళ వృద్ధురాలు, 82 ఏళ్ళ వయస్సున్న తన భర్త చనిపోవడానికి కారణం కుజదోషమని భావించి ఏడుస్తుంటే అది కుజదోషమని నిర్ధారించాలా, భర్త జాతకంలో ఆయుఃప్రమాణం తరిగిపోయి కాలధర్మం చెందాడని చెప్పాలా. 45 ఏళ్ళు వచ్చేదాకా పెళ్ళి చేసుకోని ఓ పెద్దమనిషి సంబంధాలు చూస్తున్నాడు. ఆడపిల్లల జాతకమందు కుజదోషం ఉందేమోనని పరిశీలన

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

కొరకు జ్యోతిష్యుల వెంటపడ్డారు. ఇది శాస్త్ర సమ్మతమా. 40 ఏళ్ళకి గాను ఓ అమ్మాయికి పెళ్ళి సంబంధం కుదిరితే వరుడి జాతకంలో కుజదోషం ఉందని ఆ అమ్మాయి తండ్రి ఆ సంబంధం వద్దు పొమ్మన్నాడు. ఆ వయస్సులో జరిగే వివాహాలకు కుజుడికి సంబంధం లేదు. అప్పటిదాకా పెళ్ళి కాకపోవడానికి ఇతర గ్రహ సంబంధమైన దోషాన్ని పరిశీలించక తన పరిజ్ఞానాన్ని పరిశీలనను శాస్త్ర విజ్ఞానాన్ని సంబంధం లేని కుజునికి అంటగట్టి సంబంధాలు చెడగొడుతున్నారు. ఇది జ్యోతిష్యశాస్త్ర ఉనికికే మాయని మచ్చగా ఈ కుజదోషం తయారైంది. పిల్లలు పుట్టకపోవడానికి, భార్య లేచి పోవడానికి, భర్త తాగడానికి కూడా కుజదోషమే కారణమంటున్నారు. కొంతమంది మరి కాస్త కుజదోషం పూసుకొని రెండో పెళ్ళికి, మూడో పెళ్ళికి కూడా కుజదోషాలు పరిశీలిస్తూ జ్యోతిష్య శాస్త్రాన్ని చెండాడుతున్నారు. ఈ విషయంలో ఆడపిల్లల తల్లిదండ్రులు కూడా కొందరు తక్కువగా ప్రవర్తించడం లేదు. పునర్వివాహాలకు కూడా కుజదోషం చూస్తూనే ఉన్నారు. అంతకు ముందు జరిగిన దుష్ఫలితాలకు కుజునికి ఏమైనా సంబంధం ఉందా అనే సంగతిని మాత్రం విస్మరించుచున్నారు. జాతకమందు కాల సర్పదోషము ఉండిన యెడల వివాహ సంబంధమైన చిక్కులు, సంతాన సంబంధమైన అరిష్టాలు, భర్తృ వియోగాదులు సంభవిస్తాయి. ఈ కాలసర్పదోషం 16 రకాలు కలవు. సవ్యకాల సర్పదోషము, అపసవ్యకాల సర్పదోషము, రాహు కేతువుల మధ్య గ్రహములు ఉండడమే కాల సర్పదోషము. ఈ దోషం వంశానుగతమైనది. వైవాహిక సంబంధమైన దోషములు స్త్రీ జాతకమందు ఉన్నప్పటికీ వాటిని ఖచ్చితంగా నిశ్చయ ఫలితాలుగా చెప్పరాదు. రజస్వలా సమయాన్ని బట్టి, అట్టి దుర్యోగమును పునఃపరిశీలించి నిర్ధారణ చేయాలి. రజస్వల సమయం మంచిదయిన దుర్యోగములు భంగమగును. ఇది వైవాహిక, సంతాన యోగములకు మాత్రమే పరిమితము కనుక. ప్రతి విషయానికి కుజ దోషాన్ని ఆపాదించడం వల్ల వాస్తవంలో ఫలితాలు సరితూగటంలేదు. కుజ దోషం గురించి అనేక అపోహలు ఉన్నవి లేనివి కల్పించుకొని, అన్వయించుకొని బాధపడటం జ్యోతిష్య శాస్త్ర సమ్మతం కాదు. 13వ సం॥ వరకు మాత్రమే ఈ కుజదోషం పరిమితం, ఇంద్రుని కోరికను మన్నించి కుమారుడు (స్కందుడు) సర్వదేవతా సైన్యాలకు అధిపతిగా అభిషిక్తుడయ్యాడు. దేవసేనానని అయిన స్కందుడు మహోజ్జ్వల కాంతివంతమైన సువర్ణ మణిమయ రత్న సింహాసనము అలంకరించి శిరస్సుపై ఉజ్జ్వలమైన శ్వేత వర్ణఛత్రము, మేరుపర్వత శిఖరముపై వెలుగొందు పూర్ణచంద్ర బింబమును పోలియున్నది. తత్ సమయమున సర్వదేవతల జయ ధ్వాజయనములతో, సిద్ధ, సాధ్య, గంధర్వులు, భక్తి పారవశ్యమున సేవించుచుండగా భక్తవశంకరుడైన మహాదేవుడు, పార్వతి సమేతముగా అచ్చటికి వేంచేసి పుత్ర ప్రేమ అతిశయించగా, కన్నులారా ప్రియపుత్రుడైన కుమారుని వైభవాన్ని చూసి, ఆనందపరవశుడై మహాదేవుడు, మహాసేనానిని (కుమారస్వామిని) కౌగిలించుకొని, సహస్ర శరశ్చంద్ర కాంతి వైభవోపేతమైన కుమారుని ముఖమును పలుమార్లు చూసి, ముద్దాడి విశ్వకర్మచే నిర్మించబడిన బంగారు కుసుమ మాలను కుమారస్వామి మెడలో అలంకరింపజేసెను. కుమారస్వామికి, స్కందుడని, కార్తికేయుడని నామములు కలవు, ఇంద్రుని సూచన మేరకు బ్రహ్మదేవుని ఆజ్ఞను అనుసరించి కుమారస్వామి, దేవసేన అను కన్యా రత్నమును వివాహము చేసుకొనినాడు. నిర్మల విధివిధుడైన అయిన బృహస్పతి మంత్రములను పఠించుచుండగా, మంగళ వాద్యములు కిన్నెరకింపురుషుల నాద స్వరములు మ్రోగుచుండగా అప్సరసలు నర్తనములు చేసిరి. కల్ప వృక్షము నుండి కుసుమ వర్షములు స్కందునిపై కురిసెను. మందస్మిత మందారనవింగుడై కుమారస్వామి దేవసేనపాణిని గ్రహించెను. కుమారస్వామి దేవసేన వివాహమైన దినము "షష్ఠి" దినములలో షష్టి ప్రసిద్ధి గాంచినది. దీనినే సుబ్రహ్మణ్య షష్ఠి అంటారు. మహానీయమైన దినముగా ప్రసిద్ధి కెక్కినది. దేవసేనసమేత కుమారస్వామిని స్తోత్రములతో, దేవతాగణములు స్తుతించుచుండగా ఆ సమయమున సప్త మాతృకలు కుమారుని ముందు నిలిచి వరములు ప్రసాదించమని అర్థించెను. సప్త మాతృకలు కుమారుని కోరిన వరములు రెండు.

1. ఇంతకు ముందున్న మాతృకల కంటే మమ్ములను ఎక్కువగా చేయుము. ముల్లోకములకు మాతలుగా నొనర్చుము. జనులు మమ్ములను ఎక్కువ భక్తితో కొలుచునట్లుగా వరమిమ్ము. ఇందులకు కుమారస్వామి అంగీకరించక పూర్వమున్న వారి ఆధిక్యతమును తగ్గించుట న్యాయ సమ్మతముకాదని తెల్పి-రెండవ వరము కోరుకొనమని ప్రసాదించెను.

2. మేము ఈ లోకమునందరి పిల్లలకు పీడన కలిగించు అధికారమును నీ అనుగ్రహమున వెలుగొందునట్లు వరము ప్రసాదింపుము. ఇందులకు కుమారస్వామి మిక్కిలి వ్యధ చెంది పిల్లలను పీడించడం న్యాయమా, మీకిదేమి కోరిక. అయినా వరమిచ్చితిని. పిల్లలను పీడించుట న్యాయము కాదు. మిమ్ములను సేవించిన, శరణు చొచ్చిన వారి పిల్లలను దయతో కాపాడుడు. వారికి శుభంబులు ప్రసాదింపుము. ఏ తల్లిగన్న బిడ్డలనూ మీరు ఎల్లకాలమూ బాధించజాలరు. 16 సం॥రాల వయస్సు వచ్చిన తదుపరి మీ ప్రభావం ఉండదు అని షరతు విధించి వరం ప్రసాదించాడు. యుగధర్మాన్ని బట్టి కలియుగంలో 13 ఏళ్ళ వరకే బాల బాలికలపై సప్త మాతృకలకు, బాలగ్రహము ప్రభావము ఉంటుంది. వీరికి రక్షకుడిగా, పాలకుడిగా, కుమారస్వామి బంగారువన్నె గల అంగారకుడను బాలుని తన అంశతో సృష్టించి సప్తమాతృకలకు అధిదేవతగా నియమించినాడు. ఆ అంగారకుడే కుజుడు, గర్భస్త శిశువుల, వేదనకు, బాలబాలికల బాలరిష్ట దోషములకు, చిన్నతనంలో వచ్చే, వివిధ అరిష్టాలకు ఆధిపత్యం వహిస్తున్నారు. కుజునకు "స్కందాపస్మారక" గ్రహమని మరో పేరు గలదు. సప్త మాతృకలలో వీరు కూడా కూడియుండి, గర్భపీడనము, శిశువేదనము చేయుచున్నారు.

| | | |
|---|---|---|
| వినతి | – | పక్షి సంతతి |
| దితి | – | దైత్యమాత |
| సురభి | – | గోమాత |
| సురమయి | – | శునక మాత |
| కరంజ | – | వృక్షమాత |
| కద్రువ | – | సర్పమాత |

వీరు ప్రజలవల్ల సమర్పించబడిన, బలి, మంత్ర, ఉపహార, దాన, తర్పణాలలో తృప్తి చెందిన, బాలురను అన్ని విధములుగ రక్షించెదను. ఏమైనను వీరి నియంత్రణా కాల పరిధి కలియుగంలో 13 సం॥రాలు మాత్రమే. స్కాందపురాణ ప్రమాణాన్ని గ్రహించి కుజదోషంపై అపోహలు గోరంతలు కొండంతలుగా భావించవద్దని మనవి.

**- ములుగు సిద్ధాంతి**

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro